
మనము
విబిఎస్
వెళదాం
ఫార్మ్ కి
"నేను ద్రాక్ష తీగను; మీరు కొమ్మలు ..." జాన్15:5
నిర్దేశకుల చేతి పుస్తకం

# మనము వెళదాం ఫార్మ్ కి

విబిఎస్ కార్యక్రమాలు

**“నేను ద్రాక్ష తీగను; మీరు కొమ్మలు …” జాన్15:5**

Web: www.LosNinosCuentan.com

## ¡ అన్ని జట్టుకు ధన్యవాదాలు!

Este material “Vamos a la Granja” está elaborado por el Ministerio “Los Niños Cuentan,” y reservamos los derechos. Nuestra material es gratis para descargar, gratis para sacar copias, gratis para usar, gratis para imprimir, y gratis para distribuir sin obligaciones. Para más información, contáctanos a pedidos@losninoscuentan.com o 01-592-924-9041 (México). Toda la Escritura tomado de la NVI.
Editora: Kristina Krauss
Equipo de LNC: Dwight Krauss, Flor Boldo, Jennifer Sánchez Nieto, Julio Sánchez Nieto, Mike Kangas, Monserrat Duran Díaz, Suki Kangas, Verónica Toj, and Vickie Kangas.
Gracias a Miguel Kangas y Rubén Cantua por los fabulosos cantos para esta EBV.
Equipo de tradución:
Ali Atuha, Aline Xavier, Annupama Wankhede, Aroma Publications, Blessy Jacob, Carla Mayumi, David Raju, Ephraim Njuguna Mirobi, Finny Jacob, Jacob Kuruvilla, Marcos Rocha, Mathew Das, Nassim Bougtaia, Paul Mwangi, Paul Septan, Rubina Rai, Sabrina Benny John, and SubtitleMe.

# స్వాగతము!

విబిఎస్ యొక్క "ఫార్మ్ కి వెల్దాము" కి స్వాగతము ఇక్కడ మనము పీటర్ యొక్క జీవితము మరియు జీవితం లో మంచి ఎంపికలు చేసుకోవటం గురించి నేర్చుకుంటాము! ఫార్మ్ లో మనము ద్రాక్షతోట ఆటలతో, బార్న్ హస్త కలలతో, సీలో తరగతిలో, మరియు పీటర్ తో పిక్నిక్ తో ఆనందిద్దాము! మీ చర్చిని బహుశా ఏసుక్రీస్తు మరియు పీటర్ సందర్శించవచ్చు కూడా, బైబిల్ కాలం నాటి దుస్తులను తయారు చేయటము సులభము.

ఏసు క్రీస్తుని ద్రాక్ష తీగగా మరియు మనల్ని కొమ్మలుగా గుర్తించే; స్నేహితుల మధ్య చప్పట్లతో అద్భుతమైన అభినందనలతో, నటనతో కూడిన కొత్త పాటలతో, ఆధునిక కాలంలో వేసే సరదా నాటకాలతో, మరియు కొత్త స్నేహితులని పొందటం వంటి వాటితో కూడిన మీ చర్చిలో కార్యక్రమానికి సిద్ధంకండి. జెన్నీ చే సృష్టించబడిన 4 కొత్త విద్యార్థి పుస్తకాలలో ఉన్న 5 ప్రధాన విషయాలతో మంచి ఎంపికలను చేసుకోవటం ఎలాగో పిల్లలతో సహా మొత్తం చర్చి చూస్తుంది.

1. నేను నమ్మాలనుకుంటున్నాను 2. నేను మారాలనుకుంటున్నాను 3.నేను పాటించాలనుకుంటున్నాను 4. నేను చేయాలనుకుంటున్నాను 5. నేను ఆధారపడాలనుకుంటున్నాను.
ఈ విబిఎస్ విభిన్నమైన రుచితో ఉండబోతోంది, జూలియా చేసిన రుచికరమైన వంటలతో, మోస్స్ యొక్క సృజనాత్మక కళలతో, జెన్నీ మీ చర్చికి చేసిన అందమైన అలంకరణలతో, సూకీ యొక్క పిచ్చి పట్టించే ఉపాయాలతో, రూబెస్, మైక్, క్రిస్టి మరియు సూకీ యొక్క కదిలించే పాటలతో, సూకీ మరియు మనసే యొక్క కొత్త నృత్యాలతో, క్రిస్టి యొక్క ఆశ్చర్యపరచే చిట్కాలు, పాఠాలు, ఆధునిక నాటకాలు, ఆటలు మరియు అభినందనలతో మొత్తం సూకీ యొక్క అందమైన లోగోలు మరియు కళాత్మక డిజైన్లతో అందమైన ప్యాకేజీలా ఉండబోతోంది.

మన విబిఎస్ ని సందర్శించే 2 వ్యక్తుల గురించి మేము చాలా ఉత్సాహంగా ఉన్నాము: ఒక గుఱ్ఱము మరియు ఒక కోడిపుంజు తోలుబొమ్మ!!! ఫ్లోర్ రచించిన తోలుబొమ్మల ప్రదర్శన చూసి పిల్లలు నవ్వుతారు, ఇది ప్రతి రోజు చివర జరిగే ముగింపులో భాగము. వికీ చేసిన ఈ తోలుబొమ్మల డిజైన్లు తయారు చేయటం తేలిక మరియు మన విబిఎస్ కి ఇవి జీవాన్ని ఇస్తాయి.

ఒక విబిఎస్ లో కొంచెం ప్రత్యేకత ఉంది. విబిఎస్ తేదీ దగ్గర పడుతుండగా, అలంకరణలు జరుగుతుండగా ఉత్సాహం పెరుగుతుంది,పిల్లలు అసహనంగా ఉంటారు, మరియు ఒక గొప్ప కార్యక్రమం గురించి మొత్తం చర్చికి తెలుస్తుంది.
మనము అలా ఎందుకు చేస్తాము? ఒక అద్భుతమైన విబిఎస్ ను ఏర్పాటు చేయటానికి మనము ఎందుకు

**కష్టపడతాము? ఎందుకంటే దేవునికి పిల్లలు అంటే ప్రేమ, వారిని ప్రత్యేకంగా చూస్తాడు, మరియు వారు దేవుని మాటలు వినాలి. ఇంకొక ముఖ్యమైన కారణం మీరు క్రీస్తు కోసం ఎక్కువ మంది పిల్లల వద్దకు చేరతారు!  మీ సమాజం నుండి మీ చర్చికి కుటుంబాలను ఆకర్షించటానికి ఒక పరికరంగా ఈ గొప్ప కార్యక్రమాన్ని ఉపయోగించవచ్చు. దీనిని కేవలం మీ చర్చి పిల్లకు ప్రత్యేక కార్యక్రమంలా చేయకండి, మీ సంఘాలను పిలవండి, చర్చి యొక్క సభ్యులను ఇందులో చేర్చండి, మరియు సమాజం గుర్తు ఉంచుకునే కార్యక్రమంగా చేయండి!**

**హాజరవుతున్న ధైర్యవంతులైన చిన్న పిల్లలతో మీరు ఈ ముఖ్యమైన పని చేస్తుండగా “పిల్లలే ప్రముఖులు” వద్ద అందరు జట్టు సభ్యులు మీ పక్కనే ఉంటారు. మీ విబిఎస్ లో మీకు మరిన్ని ఆశీర్వాదాలు!!!**



- **సిస్టర్ క్రిస్టినా క్రాస్**

# మెటీరియల్ ను ఎలా ఉపయోగించాలి

ప్రతి సంవత్సరము "పిల్లలే ప్రముఖులు" యొక్క సిబ్బంది మీ కోసం కొత్త విబిఎస్ ను తయారు చేయటానికి ఉత్సాహపడతారు, మరియు ఈ సంవత్సరము కూడా ఎలాంటి తేడా లేదు. మీరు తరగతులను విడతలుగా కానీ వరుసగా కానీ ఉపయోగించవచ్చు. విబిఎస్ మీది, మరియు మాలాగే మీరు ఆందించగలరని ఆశిస్తున్నాము మరియు ప్రాజెక్ట్ పై పని చేస్తూ ఎక్కువ ఐకమత్యం సాధించగలరని ఆశిస్తున్నాము. 9 పాటలతో సంగీతం మరియు నటనతో డివిడి (నృత్య దర్శకత్వం) ని కూడా పాటలకు ఉపయోగించండి. ఇక్కడ ఇవ్వబడిన షెడ్యూల్ కేవలము ఐచ్చికం, కానీ కార్యాక్రమాన్ని ఎలా నడిపించాలో ఒక ఆలోచనని ఇస్తాయి. ప్రజలను ఆహ్వానించటానికి ఫ్లయర్స్ మరియు పోస్టర్లను ఉపయోగించండి మరియు పిల్లలను మీ సంఘం చేర్చుకోవటం మరువకండి. ఈ కార్యక్రమంతో మీరు ఆనందిస్తారని ఆశిస్తున్నాము!

## ప్రారంభం

మీరు ప్రతి రోజుని పాటలు మరియు ప్రార్థనలతో ప్రారంభించాలని సిఫార్సు చేస్తున్నాము. తరువాత, పాఠం యొక్క శీర్షికను మరియు నేర్చుకొనవలసిన పద్యాన్ని పేర్కొనండి. పిల్లలు అందరూ ఒక చోట ఉండగానే, చిట్కాతో సహా నేరుగా ప్రధాన పాఠంలోకి వెళ్ళండి. పాఠం తరువాత మళ్ళీ ఒక పాట పాడండి, ఎల్లప్పుడూ మీ గుఱ్ఱము మరియు కోడిపుంజు తోలుబొమ్మలను ఉపయోగించండి. చివరగా, స్టేషన్ల ద్వారా వెళ్ళటానికి విద్యార్థులను వయసు ప్రకారము విడదీయండి.

## పాఠంతో చిట్కాలు

ఈ సంవత్సరం మీ ప్రధాన విబిఎస్ పాఠాలను ఆకర్షణీయంగా చేయటానికి మా వద్ద ఒక అద్భుతమైన విషయం ఉంది . అవి ఒక మ్యాజిక్ షో లాగా, సందేశాలతో కూడిన చిట్కాలు, కానీ మ్యాజిక్ లేకుండా, :) ఈ ఆలోచన మీరు బాగా నేర్చుకునే వరకూ "చిట్కా" ను పదే పదే సాధన చేయటము. చిట్కాకి సూచనలు రహస్యం, మీరు వాటిని ఎవరికీ చెప్పాలని అనుకోరు. కొన్ని ట్రిక్కులు దృశ్య ఆశ్చర్యాలు ఇవి పాఠానికి జీవాన్ని ఇస్తాయి. మీరు సిద్ధంగా ఉండటం, ట్రిక్ ను అర్థం చేసుకోవటం, మరియు బాగా సాధన చేయటము ముఖ్యము. ట్రిక్కులను వీడియోలు చూసి బాగా అర్థం చేసుకునేందుకు మా యూట్యూబ్ ఛానల్ కు సబ్స్క్రైబ్ చేయండి!

## షెడ్యూల్: (2 – 4 గంటలు)

**ప్రారంభం:**

**(20 – 40 నిమిషాలు)**

- **స్వాగతం మరియు పాఠం యొక్క శీర్షిక**
- **సంగీతం**
- **ప్రధాన పాఠం**
- **ట్రిక్**

**4 స్టేషన్ భ్రమణం:**


**(20 – 40 నిమిషము ప్రతిదీ)**

1. **సీలో తరగతి**
    - **విద్యార్థుల పుస్తకాలు**
2. **పీటర్ తో పిక్నిక్**
    - **పీటర్ మరియు ఏసు తో నాటకం/స్కెచ్**
    - **స్నాక్**
3. **ద్రాక్షతోట ఆటలు**
    - **ఆటలు**
4. **బార్న్ చేతి కళలు**
    - **ప్రత్యేక అభినందన**
    - **కళలు**

**ముగింపు:**

**(20 – 40 నిమిషాలు)**

- **తోలుబొమ్మల ప్రదర్శన (కోడిపుంజు మరియు గుఱ్ఱము)**
- **పాటలు**
- **ప్రకటనలు**



# స్టేషన్లు

## సీలో తరగతి




ఈ స్టేషనులో, మీ విద్యార్థులు వారి విద్యార్థి పుస్తకాలను చదివి ఆనందిస్తారు. మొదటిసారిగా, మా వద్ద టీనేజర్లకి మరియు యువతకు కూడా మా వద్ద విద్యార్థులు పుస్తకాలు ఉన్నాయి! ఈ స్టేషన్లో మీరు పాఠం చెప్పారు ఎందుకంటే వారు దాన్ని పీటర్ తో పిక్నిక్ లో నేర్చుకుంటారు. విద్యార్థి పుస్తకాలను మీరు వెబ్ నుండి డౌన్లోడ్ చేసుకొని కాపీలు తీసుకోవచ్చు. మా వెబ్సైటు, పిల్లలే ప్రముఖులు కి వెళ్ళండి, మరియు విబిఎస్ ని ఎంచుకొని, తరువాత "ఫార్మ్ కి వెళదాం" ని ఎంచుకొని పుస్తకాలు డౌన్లోడ్ చేసుకోండి. మీ సొంత భాషను ఎంచుకోవాలని గుర్తుంచుకోండి.

## పీటర్ తో పిక్నిక్:




("పీటర్ తో పిక్నిక్" స్టేషన్ వద్ద మనము పీటర్, ఏసు మరియు ఇతర శిష్యులతో బైబిల్ కథని నాటకీయంగా ఆధునిక పద్ధతితో చూస్తాము. (నటులుగా ఎంత మంది యువత అందుబాటులో ఉన్నారు?) ప్రతి రోజుకి నాటకం సిద్ధంగా ఉండటం కోసం వారితో ముందుగానే సాధన చేయండి. పిల్లలకు చూసేందుకు సరదాగా ఉండేలా ఏసు క్రీస్తు వాట్సాప్ పంపటం లేదా పీటర్ సెల్ఫీ తీసుకోవటంవంటి వాటితో మేము కథని మార్చాము! హ హ హ! తరువాత, మనము రుచికరమైన స్నాక్స్ తయారు





చేద్దాము మరియు పీటర్ తో పిక్నిక్ చేసుకునేందుకు కూర్చుందాము. బైబిల్ కాలము నుండి దుస్తులను తయారు చేయటానికి మీ సృజనాత్మకతని ఉపయోగించండి మరియు ఆ రోజుకి స్నాక్స్ తయారు చేయటానికి ఒక దయ గల సిస్టర్ ని సహాయానికి పిలవండి.

## బర్న్ హస్త కళలు




పిల్లలు ప్రతిరోజు వారి హస్త కళలను తయారు చేసి, ప్రతి దానిపై వారు నేర్చుకున్న పద్యాన్ని ప్రింట్ చేసి దాని ఇంటికి తీసికువెళ్లి తల్లి దండ్రులకి చూపించడాన్ని ఇష్టపడతారు. "బార్న్ లో



హస్త కళలు" అనే ఈ సెషన్లో, హస్త కళా వస్తువులు తయారు చేయటంతో పాటు, సరదా అభినందనలను కూడా నేర్చుకుంటాము!!! మా యూట్యూబ్ ఛానల్ లో వీడియో లు చూసి ఈ గ్రీటింగ్ లను నేర్చుకోవటం తేలిక అయినా, కానీ మీరు నటనని గుర్తు పెట్టుకునేలా మేము కూడా గ్రీటింగ్ లను రాశాము. మొత్తం 5 రోజులు యాక్షన్లను నేర్చుకునేందుకు సమయం తీసుకోండి మరియు పిల్లలతో మరియు

ఉపాధ్యాయులతో సరదాగా గడపండి! కళల కోసం వస్తువులు ఐపోకముందే నమస్కారం చేయమని మేము సిఫార్సు చేస్తున్నాము

## ద్రాక్షతోట ఆటలు




పిల్లలకు ఉన్న శక్తి కొంత భాగం వినియోగించేలా కొన్ని ఆటలు లేకపోతె విబిఎస్ సంపూర్ణంగా ఉండదు. ఈ ఆటలు పిల్లలు పరిగెత్తేలా మరియు ఉపాధ్యాయులు నోటితో విజిల్ వేస్తూ చూసేలా రూపొందించబడ్డాయి. పిల్లలకు ఆటలు చాలా ముఖ్యం, కాబట్టి ఆటలని వదిలివేయవద్దు!

## తోలుబొమ్మలు



మీ విబిఎస్ ను సందర్శించే ఇద్దరు వ్యక్తుల గురించి మేము అత్యంత ఉత్సాహంగా ఉన్నాము; ఒక గుఱ్ఱము మరియు కోడిపుంజు తోలుబొమ్మలు!!! ప్రతి రోజు ముగించేటప్పుడు తోలుబొమ్మల ప్రదర్శనని చూసి పిల్లలు నవ్వుతారు. ప్రతి రోజు మీ విబిఎస్ ప్రారంభించటానికి కూడా మీ తోలుబొమ్మలను ఉపయోగించవచ్చు, ఎందుకంటే అవి పాటలు రికార్డు చేయటానికి ఉపయోగపడ్డాయి. హ హ హ!

తోలుబొమ్మలు చేయటానికి, మా వెబ్సైటు నుంచి నమూనాలను డౌన్లోడ్ చేసుకోండి మరియు మీ ప్రాంతంలో ఏది దొరికితే దానితో, ఫెల్ట్ లేదా గట్టి వస్త్రంతో వాటిని కలిపి కుట్టండి. తోలుబొమ్మను పూర్తి చేయటానికి, మీకు కత్తెరలు,పెన్సిల్, సిలికాన్ లేదా వేడి గ్లూ గాన్, ఫిల్లర్ లేదా పిల్లో స్టఫింగ్, కార్డుబోర్డు, అధెసిప్ టేపు, దారము మరియు సూదులు సేకరించండి. అదే విధంగా. పివిసి పైప్ థియేటర్ తయారు చేయటానికి సూచనలు కూడా పొందవచ్చు, లేదా బార్న్ దృశ్యం ఉపయోగించి మీ థియేటర్ చేయవచ్చు. డిజైన్ మా వెబ్సైట్ లో అందుబాటులో ఉంది: www.childrenareimportant.com/farm.

మీ తోలుబొమ్మల ప్రదర్శన ప్రతి రోజు 4 వ్యక్తులను ఉపయోగించి తేలికగా చేయబడుతుంది. 2 వ్యక్తులను మైక్రోఫోన్ వద్ద గుఱ్ఱము మరియు కోడిపుంజులు గొంతులు పలకటానికి మరియు 2 వ్యక్తులను తోలుబొమ్మలను ఆడించటానికి థియేటర్ వెనకాల ఉంచాలి. మా వెబ్సైటు లో “మై సి ఎమ్ యు” (మై చిల్డ్రన్స్ మినిస్ట్రీ యూనివర్సిటీ) అనే సెక్షన్ ఉంది ఇక్కడ మీరు తోలుబొమ్మలను నడపటానికి శిక్షణను మరియు ఆలోచనలను కనుగొనవచ్చు.

## ముగింపు

మీ తోలుబొమ్మల ప్రదర్శన తరువాత, ప్రతి రోజుని పాటను మళ్ళీ పాడి లేదా రేపటికి ప్రకటనని చేసి ముగించవచ్చు. కళల సమయంలో మీరు గ్రీటింగ్ కి పూర్తి చేయలేకపోతే, ముగింపు సమయంలో చేయండి. ఉపాధ్యాయుల అద్భుతమైన పని గురించి పేర్కొనటం మరచిపోకండి!!

## అదనపు ఆలోచనలు

**తలుపు అలంకరణలు**

**మీ తరగతి యొక్క ప్రవేశ ద్వారాన్ని రంగు రంగుల క్రాఫ్ట్ కాగితంతో అలంకరించండి.**






**సీలో**

**మీ చర్చిలో ఒక మూల భారీ సీలో ని నిర్మించండి. ఈ ఉదాహరణలో, గుండ్రంగా ఉన్న పై భాగము నడిచే లేదా ఈత కొలను. గుండ్రటి గోడలు పివిసి పైపుల చుట్టూ పేపర్ తో చుట్టవచ్చు.**






**కోడి పిల్లలు జననము**

**గుడ్డు ఆకారాన్ని కాగితం పైన గీసి పసుపు రంగు వేయండి. ముఖము కోసం ముక్కు మరియు కళ్ళు అతికించండి. అదే ఆకారాన్ని గోధుమ రంగు కాగితం నుండి కత్తిరించండి మరియు గుడ్డు మరియు గోధుమ గుడ్డు పెంకులను కలిగి అంటించండి. చూపించిన విధంగా మధ్యలో ఒక రంధ్రము చేయండి.**

**ద్రాక్షతోట గోడ**

**గోడలో కొంత భాగాన్ని తెల్ల కాగితంతో మూయండి. ఆకుపచ్చ పెయింట్ ఉపయోగించి ఆకుల కోసం మీ చేతి ముద్రను వేయండి. ద్రాక్షపళ్ళను వేయటానికి, క్యారట్ వంటి గుండ్రటి వస్తువును ఉపయోగించండి. ద్రాక్ష కాండాల కోసం, బయట నుంచి పిల్లలని సేకరించండి, తరువాత తీగలలాగా చిన్న చుట్టూ తిరిగిన వంపులను గీయండి.**

కాగితం చెట్టు

ఒక మూల, చెట్టు యొక్క కాండము మరియు కొమ్మల కోసం గోధుమ రంగు కాగితాన్ని గీయండి. ఆకులు తయారు చేయటానికి, టిష్యూ కాగితాన్ని లేదా క్రేప్ కాగితాన్ని అకార్డియన్ శైలిలో మలవండి మరియు గట్టిగా కట్టండి. చూపించిన విధంగా కొనలను సూటిగా కత్తిరించండి.  మొత్తం గుత్తులను చేయటానికి ఆకులను పరచి టేప్ తో అతికించండి.

బార్న్ గోడ

గోడను ఎర్రటి కాగితంతో మూయండి మరియు చూపించిన విధంగా తెల్లని కాగితం ముక్కలను అంటించండి.

కాగితం ద్రాక్షపళ్ళు

ఊదా రంగు కాగితాల చిన్న ముక్కలను వృత్తాలుగా అంటించండి. అన్ని వృత్తాలను కలిపి అతికించండి. ద్రాక్షపళ్ళు గుట్టలను ఒక తీగకి కాగితం ఆకుతో సహా అతికించండి. ఒక బట్టల దండెం లేదా తాడు కి అలాంటివి చాలా అతికించండి.

గోడ దృశ్యం

స్విమ్ నూడిల్ గుర్రాలను గోడపై ఉంచండి మరియు వాటి ముందు కార్డు బోర్డు ఫెన్స్ ను ఉంచండి

ఆక్టివిటీ పాచికలు

రెండు కాగితం పాచికలు చేయండి. ఒక దాని పై, “అలా చేయండి, అలా శబ్దం చేయండి, అలా కూచోండి, అలా నడవండి, అలా పరిగెత్తండి” మొదలైనవి రాయండి. ఇంకొక దానిపై “ఆవు, గుఱ్ఱము, కోడి”, మొదలైనవి రాయండి. పాచికలు వేసి ఈ కార్యక్రమం నుండి పిల్లలను ఆనందించనివ్వండి.




తోట/పొలము

కాగితం తోటను తయారు చేయండి మరియు చూపించిన విధంగా దానిని మీ చర్చి గోడకి ప్రేలాడదీయండి.

జంతు శైలి గాలి గంటలు

ఒక ట్యూబ్ లోకి రంగు కాగితాన్ని అతికించండి. అదే కాగితం నుండి ఒక ముఖాన్ని కత్తిరించండి మరియు కాళ్ళ కోసం ముక్కలను కత్తిరించి చూపిన విధంగా మడత పెట్టండి. ముఖ ఆకారం మరియు కాళ్ళను అతికించండి. ఒక రిబ్బన్ లేదా దారాన్ని ప్రేలాడదీయటానికి జోడించండి.







# పాఠము 1

## శీర్షిక:

నేను నమ్మాలనుకుంటున్నాను


బైబిల్ కథ: జీసస్ ని గుర్తించిన పీటర్

మత్తయి 16:13-20

## పద్యము:

“దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. అందుకే ఆయన తన ఏకైక కుమారుణ్ణి ఈ లోకానికి ఇచ్చాడు. తద్వారా ఆయనలో విశ్వాసం ఉంచే ప్రతి వాడూ నశించకుండా నిత్యజీవం పొందుతాడు.” యోహాను 3:16

## ఎత్తుగడ



4 టార్గెట్లను శీర్షికలతో సహా తయారుచేసి చర్చి చుటూ పెట్టండి. 4 శీర్షికలు: ఏసు క్రీస్తు, డబ్బులు, కీర్తి, మరియు ఖ్యాతి. ఇప్పుడు శీర్షికలను పిల్లలకు కనిపించకుండా మూయండి మరియు ఏది ఏదో ఉపాధ్యాయులకు కూడా తెలియదని నిర్ధారించుకోండి. పాఠం చెప్పే సమయంలో, రీసైకిల్ చేసిన కాగితం బంతులు లేదా రబ్బర్ బండ్లను టార్గెట్ వైపు విసరటానికి అందరు ఉపాధ్యాయులు ముందు రమ్మని కోరతారు. ముందుకు వచ్చి టార్గెట్ల వైపు విసరాలని ఉపాధ్యాయలకు ముందే సలహా ఇవ్వండి, 4 టార్గెట్లలో దేని నైనా వారు కొట్టవచ్చు. (యేసు క్రీస్తు ఏ టార్గెట్ లో ఉన్నాడో వారికి చెప్పకండి!!)

## ప్రధాన పాఠము:

సెలవుల బైబిల్ పాఠశాల “ఫార్మ్ కు వెళదాం!” కు స్వాగతము

మా ఫార్మ్ లో ఈ వారము బైబిల్ పాఠం నేర్చుకునేందుకు సహాయం చేసేందుకు ద్రాక్షతోట ఉంది. ఈ విబిఎస్ చాలా ప్రత్యేకమైనది ఎందుకంటే మనము బైబిల్ లోని జాన్ అధ్యాయము 15 లో ఉన్న ద్రాక్షతీగ మరియు కొమ్మల గురించి నేర్చుకుంటాము. అధ్యాయంలో ఒక ముఖ్యమైన పద్యాన్ని ఇప్పుడు చూద్దాము, “నేను ద్రాక్ష తీగను.” ఇక్కడ ఏవరు మాట్లాడుతున్నారు??? ఏసు! అయితే, ద్రాక్షతీగ ఎవరు? ఏసు!

ఒక మొక్కలో, ద్రాక్షతీగ బలమైన భాగము, ఎందుకంటే ఇది భూమిలో నుండి వస్తుంది మరియు వేళ్ళు కలిగి ఉంటుంది. మన జీవితాలలో ఏసు బలమైన భాగము మరియు అతను దేవునిలో లోతైన సంబంధం కలిగి ఉన్నాడు.



ఏసు గొప్ప మానవుడు లేదా ప్రవక్త అయినట్లు మన చుట్టూ ఉన్న మనుష్యులు మాట్లాడుకోవటం మనము వింటాము. మనము దుకాణాలలోని వేరు వేరు పెయింటింగ్లు లేదా బొమ్మలలో అతన్ని చూస్తాము. మన ఎవాంజెలికల్ చర్చిలలో, ఏసు కోసం మనకు సాధ్యమైనంత తరచుగా పాటలు పాడతాము మరియు ప్రార్థిస్తుంటాము.  కానీ ఏసు క్రీస్తు గురించి బైబిల్ ఏమి చెపుతుంది? నిజానికి అతను ఎవరు? ఏసు గురించి మీరు ఏమి నమ్ముతారు?

బైబిల్ చెపుతుంది....

• మానవునిలా జీవించటానికి భూమిపైకి వచ్చిన ఏసు దేవుని కుమారుడు.
• ఏసు పాపాలు చేయకుండా మంచి జీవితం గడిపాడు, మరియు మన పాపాలకు ఫలితం చెల్లించుటకు మరణించాడు.
• ఏసు పునరుత్థానం చెందాడు మరియు స్వర్గంలో జీవిస్తున్నాడు.
• తనని నమ్మమని ఏసు కోరుతున్నాడు.
• ఏసు మనకి శాశ్వతమైన జీవితం ఇస్తాడు.
• జీసస్ జాస్ యొక్క ద్రాక్షతీగా అధ్యాయం 15.

ఈ రోజు పద్యము దీన్ని స్పష్టంగా వివరిస్తుంది:
“దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. అందుకే ఆయన తన ఏకైక కుమారుణ్ణి ఈ లోకానికి ఇచ్చాడు. తద్వారా ఆయనలో విశ్వాసం ఉంచే ప్రతి వాడూ నశించకుండా నిత్యజీవం పొందుతాడు.” యోహాను 3:16

(ఎత్తుగడ)
గోడపై అన్ని టార్గెట్లను ఇప్పుడు చూద్దాము. నేను ఉపాధ్యాయులను ముందు వచ్చి టార్గెట్ల వైపు విసరమని, మధ్యలో కొట్టటానికి ప్రయత్నించామని చెప్పాను. (వారి ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ అరవమని పిల్లలకి చెప్పాలి మరియు ఏ ఉపాధ్యాయుడు తరగతి మధ్యలో బాగా కొట్టగలిగారో గమనించమని చెప్పాలి. అందరు ఉపాధ్యాయులు పూర్తి చేసిన తరువాత, మూసిన ప్రతి టార్గెట్ ను తెరవాలి.) కానీ వారు దేనికి గురి పెట్టారు? బాగా కొట్టిన ఉపాధ్యాయులు ఉన్నారు, వారు టార్గెట్ మధ్యలో కొట్టారు, కానీ వారు తప్పు టార్గెట్ కు గురి పెట్టారు. అది తప్పు లక్ష్యం ఐతే లక్ష్యాన్ని కొట్టటం మనకు ఉపయోగకరం కాదు!  తప్పుడు లక్ష్యానికి గురి పెడుతున్నామని తెలియక, కీర్తి యొక్క లక్ష్యానికి గురిపెట్టాలని ప్రయత్నించటం మనకు తేలిక!!!   ఏసు క్రీస్తు మన లక్ష్యము. అతనికి అనుసంధానమైన జీవితాన్ని మనము కోరుకుంటాము, మరియు అందువలన మనకి నీరు, ఆహారం ఇచ్చే వేళ్ళకు అనుసంధానం కావాలీ. ఏసు పై దృష్టి పెట్టి, మీ గురిని సరిగ్గా చేసుకోండి!

ఏసు గతం యొక్క జ్ఞాపకం కాదు, అతని ఈ రోజుకి కూడా జీవించి ఉన్నాడు. అతను ప్రత్యేక వ్యక్తి లేదా ప్రవక్త కాదు, అతను దేవుని కుమారుడుగా ఉన్నాడు, ఉంటాడు. పీటర్ తనని నమ్మినట్లు మనము కూడా తనని నమ్మాలని  ఏసు

కోరతాడు.  ఈ రోజు మనము పీటర్ ని కలుస్తాము, ఎందుకంటే అతను మనల్ని సందర్శిస్తాడు!!! మరియు పీటర్ లాగే, మనము కూడా, నమ్మకాన్ని ఎంచుకోవచ్చు!

# భ్రమణ స్టేషన్లు:

## సీలో తరగతి




### ప్రశ్నలు మరియు సమాధానాలు:

1. దేవుని నమ్మినందుకు మీకు కలిగే ప్రయోజనం గురించి మీ తోటి విద్యార్థులకు చెప్పండి.

ఇది కేవలం బైబిల్ కథలను తెలుసుకోవటం కాదు, కానీ బైబిల్ లో ఉన్న ప్రభువు గురించి తెలుసుకోవటం, ఏసు క్రీస్తు బ్రతికే ఉన్నాడని మరియు ఆయన గతం యొక్క జ్ఞాపకం కాదని నమ్మటం నేర్చుకోవటం. మనము నమ్ముతున్నాము అని చెప్పవచ్చు, కానీ సమయం గురించి లేదా దేవుడు మనతో మాట్లాడే మార్గం గురించి మనకు ఖచ్చితంగా తెలియకపోవచ్చు, మనము శాశ్వతమైన జీవితం పొందుతాము ఇది అధిక ప్రయోజనము.

2. మీరు ఏసు గురించి నమ్మే విషయాలు ఎక్కడ నుంచి వచ్చాయి? అది సంప్రదాయం నుంచి, బోధకుడు లేదా ఉపాధ్యాయుడు చెప్పిన వాటి నుంచా, లేదా దేవునితో మీ వ్యక్తిగత అనుభవం నుంచా?

విచారకరంగా, మన చర్చిలలో చాలా మంది విద్యార్థులు వారు దేవుని నమ్ముతామని చెప్తారు, కానీ ఏసు క్రీస్తుతో వారికి వ్యక్తిగత అనుభవం ఉన్నందువలను కాదు. చాలా సార్లు, చర్చిలో క్రిస్టియన్ గా ఉండటం, నీ చుట్టూ ఉన్న మనుష్యులు పాటిస్తున్నట్లే (ఆచారాన్ని) ఆధ్యాత్మికంగా ఉండటం తేలిక. కానీ మనము వీధిలో, కార్యాలయంలో లేదా పాఠశాలలో మరియు మనము వెళ్లిన ప్రతి చోటా ఎలా ఉంటాము అనేది చాలా ముఖ్యము. ఈ ప్రదేశాలలో దేవుడు మనము మన జీవితాల గురించి గొప్ప పాఠాలు చెప్తాడు. ఏసు వాస్తవానికి ఎవరో మనము పదాల ద్వారా కాకుండా చర్యల ద్వారా తెలుసుకునేది ఇక్కడే.

3. వ్యక్తిగతంగా, ఏసు గురించి మీరు ఏమి నమ్ముతారు?

మీరు ఉండగలిగే ఒక మతాన్ని కోరుకోవటం మాత్రమే కాదు అతను నీ రక్షకుడు అని మీరు నమ్మటం మరియు వ్యక్తిగత స్థాయిలో అతని గురించి జ్ఞానం ఉండటం చాలా ముఖ్యమైన విషయము.



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వి | ల | ము | సై | ద్రా | తీ | సా | ని | కు | సా |
| ఎ | గు | జు | ని | తో | క్రీ | ట్ | రైం | తో | రైం |
| తీ | వ | జ్ఞ | కు | గ | స్తు | ల్ | క్ష | ట్ | ట్ |
| కు | మా | రు | డు | హొ | ఎ | ము | దే | వు | డ |
| ద్రా | ని | వు | ల్ | లే | పీ | ట | ర్ | లే | గు |
| కో | దే | నా | కు | ఏ | కో | డి | ము | జు | జ్ఞ |
| డి | వి | శ్వా | స | సు | సై | వి | శ్వా | స | ము |
| పుం | ద్రా | క్ష | తీ | గ | ని | క్ష | తో | ల | తీ |
| జు | గు | శా | శ్వ | త | చే | ట్ | హొ | ట | ర్ |



1. జీవితం" అంటే ఎవరు?
1. ఏసు
2. మేము
3. నీవు

2. ఏసు సిలువపై తన ప్రాణము ఎందుకు ఇచ్చెను?
1. దేవుడు అతనిని వదలిపేయుట వలన
2. అతనికి శత్రువులు ఉండుట వలన
3. మనము శాశ్వత జీవితము ప్రసాదించుటకు

3. ఏసు పాపము చేసినా?
1. కొన్నిసార్లు
2. నాకు తెలియదు
3. చేయలేదు

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 9 | 1 | 2 | 7 | 4 | 5 | 8 | | | |
| | | 4 | 3 | 2 | 4 | 5 | 3 | 6 | 7 | 8 | | |
| | 8 | 5 | 6 | 5 | 9 | 1 | 2 | 9 | 1 | 9 | 1 | |
| 8 | 7 | 6 | 9 | 1 | 8 | 7 | 6 | 1 | 2 | 3 | 4 | 5 |
| 9 | 9 | 7 | 5 | 6 | 7 | 9 | 4 | 8 | 3 | 1 | 7 | 6 |
| 1 | 2 | 3 | 4 | 8 | 4 | 6 | 5 | 4 | 3 | 5 | 9 | 7 |
| 5 | 4 | 2 | 3 | 2 | 3 | 7 | 2 | 1 | 2 | 1 | 9 | 9 |
| 7 | 6 | 5 | 4 | 1 | 9 | 8 | 9 | 8 | 7 | 6 | 2 | 1 |
| 8 | 9 | 3 | 5 | 6 | 1 | 7 | 3 | 6 | 5 | 7 | 3 | 2 |
| | 1 | 2 | 3 | 4 | 9 | 1 | 2 | 3 | 4 | 5 | 1 | |
| | | 3 | 4 | 9 | 8 | 2 | 4 | 6 | 7 | 6 | | |
| | | | 5 | 6 | 7 | 1 | 5 | 9 | 1 | | | |

## పీటర్ తో పిక్నిక్ :



### స్నాక్స్ నుండి తయారు చేసిన సిలువ

**పదార్థాలు:**

- రెండు చాప్ స్టిక్స్ లేదా స్కెవర్లు, ఒకదాని కంటే ఇంకొకటి పెద్దది,మరియు ప్రతి విద్యార్థికి ఒక ప్లేటు.
- ద్రాక్షపళ్ళు, బెర్రీలు, మార్ష్మెల్లోలు లేదా గుండ్రంగా ఉన్న ఆలుగడ్డ చిప్స్.

**సూచనలు:**

- ప్రతి విద్యార్థికి ఒక పొడవు కర్ర మరియు పొట్టి కర్ర ఇవ్వండి.
- సిలువ రూపొందించటానికి పొడవు కర్రలోకి మరియు తరువాత పొట్టి కర్రలోకి స్నాక్స్ ఎలా దూర్చాలో వారికి చూపించండి.
- ఇంకొక ఎంపిక: ఒక ప్లేటులో స్నాక్స్ ను సిలువ రూపంలో ఎలా పెట్టాలో వారికి చూపండి.
- మనము తిందాము!

### పీటర్ తో డ్రామా:




**ఏసుని గుర్తించిన పీటర్**

**మత్తయి 16:13-20**

దృశ్యము: వెబ్ పేజీలలో నైపుణ్యం ఉన్న కంప్యూటర్ నిపుణుడిగా పీటర్ తనను తాను ప్రేక్షకులకు పరిచయం చేసుకున్నాడు మరియు తన స్నేహితులతో కలిసి ఇప్పుడే మాల్ నుండి తిరిగి వస్తున్నానని పేర్కొన్నాడు. స్టేడియంలో ఒక పెద్ద చర్చి సదస్సు యొక్క ప్రారంభ సెషన్ నుండి అతని స్నేహితులు తిరిగి వచ్చారు, మరియు అక్కడ అతిధి ఉపన్యాసకుడు ఏసు (ప్రసిద్ధి చెందిన ఎవాంజెలిస్ట్). ఆ కార్యక్రమం తరువాత పీటర్ యేసును తమ పాస్టర్ మరియు కొందరు స్నేహితులతో సహా ఒక రెస్టారెంటుకి పిలుస్తాడు.

- ఆహారం వచ్చే ముందు, పీటర్ తో ఏసు ఇలా అన్నాడు, “నిన్ను ఒక ప్రశ్న అడుగుతాను. నీ స్నేహితులు నా గురించి ఏమి అనుకుంటున్నారు?”
- పీటర్ ఆధునిక పద్ధతిలో స్పందించాడు, కొందరు నీవు కొత్త భక్తి సింగ్ వాణి అంటారు, మరి కొందరు మన దేశానికి నీవు కాబోయే ప్రెసిడెంట్ అంటారు, ఇంకొందరు నీ తరువాతి స్టీఫెస్ టాంగ్, ఆయా ఒరైట్స్జఫర్, కాంగ్ హీ, మాథ్యూ

ఆషిమోలోవో, డేవిడ్ యొంగ్గి చో, చార్లెస్ స్టాన్లీ మొదలైనవారు అంటారు. (నాటకానికి ఆధునిక పోకడలు అద్దటానికి మీ దేశంలోని ప్రసిద్ధ బోధకులను ఇక్కడ మీరు పేర్కొనవచ్చు.)

• తరువాత ఏసు, నేరుగా పీటర్ ని అడిగాడు, "నీవు నా గురించి ఏమి అనుకుంటున్నావు?"

• పీటర్ తన సెల్ ఫోన్ తీసి తన స్నేహితులకి సందేశం పంపటం మొదలుపెడతాడు: ఏసు ఎవరు? ఎందుకంటే ఆటను సూటి సమాధానం కోరుతున్నాడు.

• హఠాత్తుగా పీటర్ తన హృదయం మరియు ఆత్మలో దేవుని ప్రతిస్పందన లాంటి ఏదో భావం పొందుతాడు, మరియు ఏసుకి సమాధానం ఇస్తాడు "నీవు క్రీస్తువి, జీవిస్తున్న దేవిని కుమారుడివి!"

• ఈ సమాధానాన్ని పీటర్ తన స్నేహితుల సెల్ సందేశాల ద్వారా కాకుండా దేవుని నుండి నేరుగా అందుకున్నాడని ఏసు చెప్పాడు.

• భోజనం ___ (మీ ప్రాంతం నుండి ఏదైనా ఆహారాన్ని పేర్కొనండి) తరువాత ఏసు మరియు పీటర్ లేచి బయటకి వెళ్లారు. అతను ఎవరో అనే విషయాన్ని తన స్నేహితులకి వాట్సాప్ సందేశం లేదా ఈ మెయిల్ పంపవద్దని ఏసు, పీటర్ కి చెప్పాడు.

ఏసు మరియు పీటర్ స్నేహపూర్వకంగా మాట్లాడుకుంటూ వెళ్ళటం ముగింపు దృశ్యం.

## బార్న్ కళలు:

### గుఱ్ఱము తోలుబొమ్మ




1. మూసను గుర్రం ఆకారంలో కత్తిరించండి.

2. వృత్తాల భాగాలను కత్తిరించి తొలగించండి.

3. మీ ఇష్టం వచ్చిన రంగులు వేయండి.

4. కదిలే కన్నును అతికించండి మరియు మార్కర్ పెన్నుతో గుఱ్ఱము మూతిని గీయండి.

5. 3 సెం.మీ ముక్కలు 6 మరియు 10 సెం.మీ ముక్కలు 4 కత్తిరించండి.

6. 3 సెం.మీ నూలును గుర్రం మెడ వెనుక అతికించండి..

7. గుఱ్ఱము యొక్క తోక కోసం,10 సెం.మీ నూలు ఉపయోగించండి, చిన్న రంధ్రంలో నూలుని పెట్టండి మరియు ముడి వేయండి.

### సంజ్ఞలతో కరచాలనాలు

రోజు 1: ప్రాధమిక

మామూలు గ్రీటింగ్

బొటనవేలితో భ్రమణము

మీ చేతులను జార్చటము

చేతిని వెనుకకు లాక్కుంటున్నప్పుడు మీ వేళ్ళని విరవండి




## ద్రాక్షతోట ఆటలు:




### బ్రూమ్ హాకీ

ఈ ఆట కోసం మీకు రెండు చీపుర్లు మరియు ఒక బంతి కావాలి. 2 గోల్స్ కూడా గుర్తించటం అవసరము. 2 జట్లుగా ఏర్పడాలి మరియు వారిని ఒకరికి ఎదురుగా ఒకరిని వరుసలలో నిలబెట్టాలి, మరియు ప్రతి సభ్యునికి ఒక సంఖ్యా ఇవ్వాలి. 2 జట్లలో సమాన సంఖ్యలో సభ్యులు ఉండాలి. చీపుర్లు మరియు బంతిని కోర్ట్ మధ్యలో ఉంచాలి.



ఉపాధ్యాయుడు ఒక అంకె చెపుతారు, మరియు ప్రతి జట్టులో ఆ అంకె ఉన్న సభ్యులు, పరిగెత్తి, చీపురును తీసుకొని ఎదురుగా ఉన్నా గోల్ లోకి నెట్టటానికి ప్రయత్నించాలి. బంతిని కాలితో ముట్టుకోరాదు, కేవలము చీపురుతో ముట్టుకోవాలి. గోల్ కొట్టిన తరువాత, వారు చీపురులను మరియు బంతిని మధ్యలో వదిలిపెట్టాలి. ఎక్కువ గోల్స్ చేసిన జట్టు గెలుపొందుతుంది.

## సంగీతము మరియు తోలుబొమ్మల ప్రదర్శనతో ముగింపు

కోడిపుంజు: హలో గుఱ్ఱము!



గుఱ్ఱము: నేను నమ్మాలి; నేను నమ్మాలి (అది ఆగకుండా వేగంగా స్టేజి దాటి వెళ్తుంది)

కోడిపుంజు: హే గుఱ్ఱం! మేము ఇప్పటికే అమ్మాయిలు మరియు అబ్బాయిలతో విబిఎస్ (సెలవుల బైబిల్ పాఠశాల) లో ఉన్నాము. హలో స్వాగతము (హలో చెప్పటానికి పిల్లల వైపుకి తిరుగుతుంది).

గుఱ్ఱము: ఓహ్! ఓహ్! హలో కోడిపుంజు, హలో అందరికీ, క్షమించండి నేను తొందరలో ఉన్నాను. (దృశ్యాన్ని వదిలి తిరిగి వస్తాడు, కానీ తలపై ఒక వేపుడు పాన్ తో)

**కోడిపుంజు: హే! నీ తలపై ఆ పాస్ తో నీవు ఎక్కడికి వెళ్తున్నావు?**

**గుబ్బము: ఏసు దేవుని కుమారుడు అని నిజంగా నా మెదడు నమ్ముతుందో లేదో తెలుసుకునేందుకు నేనొక యంత్రాన్ని సృష్టించబోతున్నాను.**

**కోడిపుంజు: కానీ ఎందుకు?**

**గుబ్బము: నేను బైబిల్ లో చదివాను, దేవుడు మనల్ని ఎంతగానో ప్రేమిస్తాడని అందుకే మనము నాశనం కాకుండా శాశ్వతమైన జీవితం పొందటానికి అతని ఏకైక కుమారుడిని మనకి ఇచ్చాడని. (జాన్ 3:16)...నా మెదడు అది నమ్ముతుందని నిర్ధారించుకోవాలి, ఎందుకంటే నేను చనిపోవాలని అనుకోవట్లేదు.**

**కోడిపుంజు: మనము చూడక పోయినా, చాలా విషయాలు నమ్ముతాము. ఉదాహరణకు, చందమామపైకి వెళ్లకపోయినా, అక్కడ రాళ్లు ఉన్నాయంటే నమ్ముతాము. దేవుని విషయం కూడా ఇలాంటిదే. మనము ఆయనని చూడలేకపోయినా, అతను నిజం అని మరియు మనల్ని ప్రేమిస్తాడని నమ్ముతాము. నమ్మకం నిజమైన మోక్షానికి మొదటి మెట్టు. మీరు నమ్ముతారా?**

**గుబ్బము: ఏసు క్రీస్తు నా రక్షకుడు అని నేను తప్పకుండా నమ్ముతాను, కానీ ఓహ్ .... ఓహ్... ఓహ్ ... ఇప్పుడు నేను కొన్ని పవర్ కేబుళ్లను విడదీయాలి.**

**కోడిపుంజు: పవర్ కేబుల్సా? ఎందుకు?**

**గుబ్బము: నేనొక సూపర్ ఎలక్ట్రిక్ షాక్ ని ప్రయత్నిద్దాము అనుకున్నాను మరియు కుందేలుతో ప్రయత్నిద్దాము అనుకున్నాను. అయ్యో!**

# పాఠము 2

## శీర్షిక:

నేను మార్పుని ఎంచుకున్నాను

పీటర్, ఏసుని నిరాకరించాడు

మత్తయి 26:69-75

## పద్యం

"భేదమేమీ లేదు. అందరూ పాపం చేసి దేవుడు ఇవ్వజూపిన మహిమను అందుకోలేక పోతున్నారు." రోమీయులకు 3:23

## ట్రిక్




ఈ ట్రిక్ కోసం మీకు రెండూ ఖచ్చితంగా ఒకేలా ఉండే 2 పెద్ద వార్తాపత్రికలు కావాలి. దీని కోసం మీరు ఒకే రోజువి రెండు వార్తా పత్రికలు కొనవచ్చు, మరియు మీకు నచ్చిన పేజీని ఎంచుకోవచ్చు, రెండిటి నుండి ఒకే షీట్ ని తీసుకోవచ్చు. (నీకు నచ్చని షీట్లను మొదట తీసుకొని ప్రయత్నించవచ్చు మరియు వాడిన పేజీలను పారవెయ్యవచ్చు.) తరువాత, మీ ట్రిక్ కోసం సిద్ధపడండి. మీ వార్తా పత్రికలలో దానిలో రహస్య కవరు తయారు చేయటానికి వేరొక షీట్ యొక్క ఏదైనా చిత్రాన్ని ఉపయోగించండి. వార్తా పత్రిక పైన శుభ్రంగా ఉన్న టేపుని ఉపయోగించండి దీనివలన పిల్లలు దాన్ని చూడలేరు. ఇప్పుడు వార్తా పత్రిక యొక్క ఇంకొక షీట్ తీసుకోండి మరియు అది కవరులో పట్టేటట్లు చిన్నగా మడవండి. పాఠం సమయంలో, మీరు మాట్లాడుతుండగా, లోపలి షీట్ లేదా కవరుని చింపకుండా మీరు జాగ్రత్తగా వార్తాపత్రిక యొక్క ముందు పేజీని చింపుతారు. తరువాత మీరు అది చినగకుండా అద్భుతం జరిగినట్లు రెండవ షీట్ ని బయటకు తీస్తారు. ఇది పని చేయటానికి, ముందుగానే మీరు చాలా సార్లు సాధన చేయవలసి ఉంటుంది.

## ప్రధాన పాఠము

"ఫార్మ్ కి వెళదాము!!!" విబిఎస్ కుమళ్ళీ స్వాగతము. చాలామందికి "తీగ ఎవరు" అంటే ఏసు అని సమాధానం తెలుసు. ఇప్పుడు మనము పద్యంలోని ఈ వాక్యాన్ని అధ్యయనం చేద్దాము... "నేను తీగని మరియు మీరు కొమ్మలు. కొమ్మలు ఏమిటి? తీగ నుండి పెరిగే బలహీనమైన భాగాలు అవి, వాటికి ఆకులు మరియు పళ్ళు ఉంటాయి. వాటికి వేర్లు ఉండవు. అవి వాటి పోషకాలను అన్నిటినీ ప్రధాన తీగ నుండి అందుకుంటాయి. కొమ్మలు ఎవరు?? మనము ఈ

పద్యము 12 మంది శిష్యులు లేదా అప్పటి కాలంలో ఇతర ప్రజల గురించి మాట్లాడట్లేదు...ఏసు నీ గురించి, నా గురించి మాట్లాడుతున్నాడు మానవుల గురించి!



మానవులు ఎవరో మనకు తెలుసు: పాఠశాలకు నడుస్తూ, మూల ఉన్న సరుకుల కొట్లో షాపింగ్ చేస్తూ, ఫాక్టరీలలో, పొలాల్లో, కార్యాలయాలలో పని చేస్తూ మన చుట్టూ ఉన్నవారు మరియు ఇంకా చుట్టుపక్కల వారు. భూమి పైన ఉన్న మనుష్యులము మనము. కొందరు మంచివారులా, మరి కొందరు చెడ్డ వారిలా అనిపిస్తారు. చెడ్డవారు దొంగతనము మోసం చేస్తారు మరియు మంచి వారు వారి హోమ్ వర్క్ చేస్తారు, చర్చికి వెళ్తారు మరియు అవసరం అయినప్పుడు చెడ్డవారిని శిక్షిస్తారు. కానీ బైబిల్ మనుష్యుల గురించి ఏమి చెప్తుంది?

ఈ రోజు పద్యము ఈ విషయంలో మనకు సహాయం చేస్తుంది: " పాపాలు చేసే అందరూ దేవుని యొక్క మహిమకు దూరం అవుతారు" రోమన్లు 3:23. మనము అంత మంచి వాళ్ళము కాము అని ఇక్కడ అనిపిస్తుంది.

అందరూ మానవులు పాపాలు చేశారని దేవునికి స్పష్టంగా తెలుసు. మన జీవితాలలో ఏదో ఒక చోట మనము తప్పు చేశాము మరియు పొరపాటు చేశాము. మన చెడు స్వభావం వలన, మనకు శిక్ష పడింది: మనకు చావు రావాలి, ఈ బైబిల్ పద్యం ఇదే చెప్తుంది: "పాపానికి ఫలము చావు" (రోమన్లు 6:23).

కానీ చరిత్ర ఇక్కడ ముగియదు! మనల్ని పశ్చాత్తాప పడి, పాపం నుండి దూరంగా వెళ్ళమని ఏసు చెప్తాడు. పాపము చేయవద్దని నిర్ణయించుకోమని మరియు అతని వైపు తిరగమని ఆయన చెప్తాడు. తీగకి కొమ్మ అనుసందాము అయినట్లు, ఆయనతో అనుసంధానము అవ్వమని చెప్తాడు.

(ట్రిక్)

ఈ వార్తా పత్రికను చూడండి. మనము మంచిగా ఉండాలని ప్రయత్నిస్తాము, కానీ చివరికి పాపం చేస్తూ మిగిలి పోతాము. (మీరు మాట్లాడుతూ ఉండగా వార్తాపత్రికను చింపండి.) ప్రతి పాపము మనల్ని వార్తా పత్రిక లాగా రెండుగా చింపేస్తుంది. కానీ ఏసు మన తీగ, మరియు ఆయన మనల్ని కలిగి ఉంచగలడు! (మరొక వార్తా పత్రికను తెరచి, అది చినగలేదని చూపండి.)

మనకు తెలిసింది ఇది:

• అందరు మనుష్యులు హృదయంలో చెడ్డవారు.
• మన చెడ్డ ఆలోచనలు, మాటలు మరియు చర్యలకి మనకు శిక్ష పడాలి.
• మనము దేవుని పట్ల పశ్చాతాపము చూపాలి మరియు చెడు పనులు ఆపాలి.
• మనకి ఏసు అవసరము.
• జాన్ అధ్యాయం 15 యొక్క కొమ్మలము మనము.

మనము అందరమూ చాలా పెద్ద తప్పు చేయగలమని ఈ రోజు మనము పీటర్ తో చూడబోతున్నాము, కానీ మనము పాపము నుండి దూరంగా, పశ్చాత్తాపంతో ఉండగలం మరియు సరైన పనులు చేయగలము. మనము మార్పుని ఎంచుకోగలము!

# భ్రమణ స్టేషన్లు

## సీలో తరగతి

### ప్రశ్నలు మరియు సమాధానాలు:




1. అతను ఏసు యొక్క శిష్యుడు అని అంగీకరించేలా పీటర్ ప్రజల నుండి ఒత్తిడి ఎదుర్కొంటున్నాడు. మీరు క్రిస్టియన్ అని ఒప్పుకునేందుకు అలాంటి ఒత్తిడులు మీకు ఈ రోజు ఏమి ఉన్నాయి?


కొన్ని సార్లు మనము పీటర్ లాగా భావిస్తాము, ఏసు యొక్కనిజమైన శిష్యులలా నటించటానికి ఒత్తిడి చేయబడతాము, చర్చికి వెళ్ళటం తేలిక, కానీ మాట నిలుపుకోవటం కష్టము. మీరు క్రిస్టియన్ అని బహిరంగంగా ఒప్పుకోవటం అంటే, మీరు మీ స్నేహితులు మరియు కుటుంబం నుంచి ఎగతాళి, తిరస్కారము మరియు సిగ్గుని ఎదుర్కోవలసి వస్తుంది. మీరు ఈ ఒత్తిళ్లను ఎదుర్కోగలరా?

2. మీ స్నేహితులు మీ పట్ల కోపంగా ఉంటారు ఎందుకంటే మీరు వారి పార్టీకి వెళ్ళరు ఎందుకంటే అదే సమయంలో మీరు చర్చిలో జరగబోయే సమావేశంలో పాల్గొనవలసి ఉంటుంది. దేవుడు మీకు ఉండకూడదని కోరుకుంటున్నస్నేహం మీకు ఉంటే మీరు ఎలా మారుతారు?

ఆయన కోసం స్నేహపూర్వకమైన సంబంధాలని వదులుకోవాలని దేవుడు కోరినప్పుడు చాలా మూల్యం చెల్లించవలసి వస్తుంది, ప్రత్యేకించి సామాజిక కార్యకలాపాలన్నీ ఆపివేయవలసి వచ్చినపుడు.

3. ఏ కార్యక్రమాలని మీరు మీకోసం పక్కన పెట్టుకున్నారు, మరియు ఏసు వాటిని మార్చటానికి అనుమతించలేదు?

ఏసు చెప్పారు, “నన్ను అనుసరించండి,” మరియు ఇది కష్టము, ఎందుకంటే ఇది సంపూర్ణ మరియు నిబంధన లేని లొంగుబాటుని సూచిస్తుంది. దీని అర్థము మీ జీవితంలో మార్పులు చేయాలని ఆయన కోరినా, అవి బాధపెట్టినా లేదా జటిలం చేసినా, పూర్తిగా ఏసుపై ఆధారపడటము.





మిమ్మల్ని నొప్పించే లేదా మోసగించే వారి పట్ల ఎలా స్పందిస్తారు?

మీరు మార్చాలనుకునే మీ జీవితంలోని ఒక సమయం.
ఉదాహరణ: నా చెడు పనులకు నా సోదరుడిని నిందించినప్పుడు,

మీ జీవితంలో ఇది జరగాలి అని కోరుకునేది ఏదైనా.

ఉదాహరణ: వేరే దేశ సందర్శన

ఒక వ్యక్తి ఎలా మారగలడు? అతని/ఆమె గుణము

ఒక పాటలో ఏది మారగలదు? తిట్టటం మరియు బూతులు మాట్లాడటం

చలన చిత్రంలో ఏది మార్చవచ్చు? బూతు దృశ్యాలు

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ర్లు | వ | వే | పా | వ | ము | ఏ | లా | పం | వి | వి |
| ద్రా | ఏ | ర్లు | చె | వి | రి | గి | త్తా | క | రి | డు |
| కు | క్ష | ఆ | డ | పై | రి | శ్చా | ఆ | లే | గ | ఏ |
| శి | ఆ | ర | అ | పా | ప | గి | అ | వ | స | రం |
| క్ష | మ్మ | లు | స | ప | కో | స్పం | న | ది | స్తా | రు |
| అ | చె | శ్చా | త్తా | ము | స | ఆ | కు | లు | శ్చా | ర్లు |
| వ | పం | డు | దే | వు | ని | రం | మ్మ | మో | త్తా | ర్లు |
| రం | ఒ | క | ఏ | సు | క్క | కో | ద్రా | క్ష | స | ము |

## పీటర్ తో పిక్నిక్:

### పాప్ కార్న్ కార్న్



పదార్థాలు:

- పాప్ కార్న్ .
- సెల్లోఫెన్ కాగితం సంచి లేదా పారదర్శకమైన ప్లాస్టిక్ సంచి.
- 20 సెం.మీ x 20 సెం.మీ చదరపు ఆకుపచ్చ కాగితము.
- జ్యూట్, దారము, ఊలు, లేదా గోధుమ రంగు దారము.

సూచనలు:

- ప్రతి విద్యార్థికి చిన్న సంచి, పాప్ కార్న్, ఒక కాగితం ముక్క , ఒక దారం ముక్క ఇవ్వాలి.
- మీ ఖాళీ సంచిని కార్న్ కాబ్ ఆకారంలో పాప్ కార్న్ తో నింపండి.
- మీ చదరపు కాగితాన్ని తీసుకోండి మరియు మూడు మూలలను తెచ్చి, కేవలము ఒక నిటారు మూలతో ఒక కవరు లాగా కనపడేలా, మధ్యలో గ్లూ లేదా టేపు తో అంటించండి.
- మీ పాప్ కార్న్ ని కానీ ను కాగితం లోపలకి దూర్చండి మరియు అది మొక్కజొన్న పొత్తులా ఉంటుంది, మీ కార్న్ యొక్క మధ్య భాగాన్ని ఒక చిన్న దారంతో కట్టండి.
- ఇప్పుడు మీ వద్ద తినడానికి సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పొత్తు ఉంది!

### పీటర్ తో నాటకము:




పీటర్, ఏసుని తిరస్కరించాడు (మాథ్యూ 26: 69-75)

సన్నివేశం: పీటర్ కొన్ని కొమ్మల వెనుక దాక్కుని ఉన్నాడు మరియు ఏసు తలక్రిందులుగా ఒక తాడుకి వేలాడదీయబడి ప్లాట్ ఫారం కి వేరొక వైపు ఉన్నాడు (పీటర్ ని ఏసు మరియు దొంగ చూడట్లేదని నిర్ధారించుకోండి). దొంగ బీచ్ లో బీరు త్రాగుతూ చలిమంట దగ్గర కూర్చుని, ఏసు పారిపోకుండా కాపలా కాస్తున్నాడు. బల్ల వెనుక నుంచి పీటర్ ప్రేక్షకులతో గుసగుసలాడుతాడు.

(దొంగకి కనపడకుండా దాక్కుంటూ సన్నివేశంలో ఏమి జరిగిందో ప్రేక్షకులకి చెప్పటం మొదటి సెక్షన్లో పీటర్ కి తేలిక.)

- పొద్దున్న _______ మాల్ (స్థానిక మాల్ పేరు చెప్పండి) లో ఉన్నామని అందరికీ పీటర్ చెప్పాడు.
- హఠాత్తుగా కొందరు దొంగలు వచ్చారు మరియు ఏసుపై దాడి చేసి అతనిని కట్టేశారు.
- అందరూ భయపడ్డారు, చాలా మంది అరవటం మొదలుపెట్టారు, కానీ దొంగలు తుపాకీతో కాల్చటం మొదలుపెట్టారు.
- మాఫియా వారు ఏసుని ఒక వ్యానులో ఎక్కించారు, కానీ దూరం నుంచి పీటర్ వారిని అనుసరించగలిగాడు.
- వారు తప్పిపోయే ముందు, ఏసుని తీసుకువెళ్తున్నా కార్లో పీటర్ జిపిఎస్ లొకేటర్ పెట్టగలిగాడు.

• పీటర్ తన మోటార్ సైకిల్ నడుపుతూ వారిని బీచ్ వరకు అనుసరించగలిగాడు___ (మీ దేశంలో ఏదైనా సముద్రతీర నగరాన్ని పేర్కొనండి)

• ఇప్పుడు వారు ________ బీచ్ పై ఉన్న దొంగలను చూడగలుగుతున్నాము అని పీటర్ ప్రేక్షకులకు చెప్తాడు (ఈ భాగంలో పెడ్రో, ఏసు మరియు దొంగ నటించటం మొదలుపెడతారు)

• జాగ్రత్తగా, పీటర్ దొంగ మరియు ఏసుల వైపు నడవటం మొదలు పెడతాడు మరియు వారు వాతావరణము గురించి మాట్లాడటం మొదలు పెడతారు.

• దొంగ పీటర్ కి ఒక కుర్చీ ఇస్తాడు.

• కొందరు ఏసు అనుచరుల ఫోటోలతో ఆ దొంగ తన సెల్ ఫోన్ కి డ్రైవర్ నుంచి సందేశం అందుకుంటాడు. ఆ దొంగ పీటర్ తో అతనిని ఏసు యొక్క సహచరునిగా (స్నేహితునిగా) ఆరోపణ చేస్తున్నారని చెప్తాడు.

• పీటర్ ఆ ఆరోపణని త్రోసిపుచ్చుతాడు మరియు అతనిని తాను ఎరుగనని చెప్తాడు.

• అక్కడే ఉన్న ఇంకొకరు పీటర్ ఏసు యొక్క స్నేహితుడు అని తాను నమ్మనని అంటాడు. (ప్రేక్షకులలో నుంచి మీ ఉపాధ్యాయులలో ఒకరు అరవవచ్చు)

• పీటర్ మళ్ళీ తిరస్కరిస్తాడు.

• పీటర్ యొక్క మాట తీరు మరియు యాస "ఫ్రెండ్స్ ఆఫ్ జీసస్" అనే వాట్సాప్ గ్రూప్ కు పోలి ఉందని #క్యాచ్ జీసస్ ను పోలి లేదని అందువలన " నీవు వారిలో ఒకరివి అని అనుకుంటున్నాను అని గూండా పీటర్ తో అంటాడు.

• మూడవసారి పీటర్ తిరస్కరిస్తాడు మరియు "వారు దేని గురించి మాట్లాడుతున్నారో నాకు తెలియదు" అంటాడు.

• హఠాత్తుగా పీటర్ యొక్క సెల్ ఫోన్ అలారం మ్రోగుతుంది మరియు దాని టోన్ కోడిపుంజు యొక్క శబ్దం.

• అలారం ఆగిన తరువాత, ఏసు పైకి చూసి నేరుగా పీటర్ వంక చూస్తాడు.

• పీటర్ ప్లాట్ ఫారం యొక్క అంచుకు పరిగెత్తి ఏసుని క్షమాపణ కోరుతూ పెద్దగా ఏడవటం ప్రారంభిస్తాడు.

(అందరూ సన్నివేశాన్ని వదిలి వెళ్తారు మరియు మూడవ సన్నివేశంలో పీటర్ యొక్క ద్రోహాన్ని ఏసు క్షమించిన తరువాత ఏసు మరియు పీటర్ సంతోషంగా నడుస్తూ వెళ్ళటం చూడవచ్చు) కొన్ని రోజుల కోసం మెక్సికో నగరానికి తిరిగి వెళ్తున్నానని (మీరు మీ దేశంలోని నగరం పేరు చెప్పవచ్చు), కానీ వారు ఫేస్ బుక్, వాట్సాప్ మరియు ఈమెయిలు ద్వారా మాట్లాడుకోవచ్చని ఏసు, పీటర్ కి చెప్తాడు.

## బార్న్ హస్తకళలు:



### కోడిపుంజు టోపీ

1. క్రాఫ్ట్ నమూనా యొక్క కాపీలు తీసుకోండి మరియు ఆ నమూనాని రంగుల కాగితంపై ట్రేస్ చెయ్యండి.
2. భాగాలను కత్తిరించి, పెద్ద తెల్లని ముక్కని త్రికోణం ఆకారంలో మడవండి మరియు శంఖం ఆకారం వచ్చేలా వెనుక అతికించండి. క్రింద అదనంగా ఉన్న భాగాన్ని కత్తిరించేయండి.
3. పైన దాదాపు 10 సెం.మీ ఎత్తు ఉండేలా రెండు చిన్న కదిలే కళ్ళను అతికించండి.
4. కళ్ళకి దగ్గరగా రెండు వైపులా రెక్కలు అతికించండి.
5. పసుపు పచ్చ ముక్కుని కత్తిరించి కళ్ళ క్రింద అతికించండి.
6. ఎర్రటి తురాయిని కత్తిరించి కోడిపుంజు తలపై అతికించండి.
7. చివరగా, కోడిపుంజు టోపీని పిల్లల తలకు పెట్టటానికి వీలుగా, రింగులు తిరిగిన రిబ్బను లేదా దారాన్ని క్రింద కట్టండి.

### సంజ్ఞలతో కరచాలనాలు





రోజు 2: గుప్పిట మరియు సీతాకోక చిలుక
బిగించిన గుప్పిట మరొక వ్యక్తి గుప్పిట పై పైన, క్రింద కొడుతుంది
ముందర వైపు కొడుతున్న బిగించిన గుప్పిట
మీ బొటనవేలితో తిరగండి మరియు పోనివ్వకుండా పైకి కదిలించాలి

## ద్రాక్షతోట ఆటలు




### భారీ వాలీబాల్



వాలీబాల్ ఆడటానికి ఒక బంతిని ఉపయోగించండి లేదా బెలూన్ ఊదండి. కుర్చీల వరుస, రెండు చెట్లకి కట్టిన తాడు, నేలపై పేర్చిన డిస్పోజబుల్ పాత్రల వరుస వంటి తాత్కాలిక నెట్ ఉపయోగించి పిల్లలతో వాలీబాల్ ఆడండి.

## సంగీతం మరియు తోలుబొమ్మల ప్రదర్శన తో ముగింపు 2



కోడిపుంజు: హలో అబ్బాయిలూ మరియు అమ్మాయిలూ, నిన్న మనము ఏసు తీగ అని నేర్చుకున్నాము, మరియు ఈ రోజు ...... (అతను కొంచెం ఆగి చెప్తాడు) కానీ ఈ రోజు ఇతివృత్తాన్ని నాతో కలిసి ముగించటానికి గుబ్బం ఏది?

గుబ్బము: నాకు చాలా సిగ్గుగా ఉంది. నేను వదిలి వెళ్ళలేను....(సన్నివేశంలోకి ప్రవేశించకుండా స్పందిస్తుంది)

కోడిపుంజు: ఈ రోజు ఇతివృత్తాన్ని మనము కలిసి ముగిస్తామని, విద్యార్థులు నీ కోసం ఎదురుచూస్తున్నారు.

గుబ్బము: లేదు, నాకు చేయాలని లేదు. నన్ను క్షమించు.

కోడిపుంజు: కానీ మేము సిద్ధంగా ఉన్నాము, ఇప్పుడు ఇక్కడ నుండి పద... పిల్లలూ, నేను మూడు లెక్కేస్తాను, దయచేసి అరవండి, "గుబ్బం ఎగురు!"

1,2,3 ... గుబ్బం ఎగురు!

గుబ్బం: (కళ్ళ వద్ద రెండు రంధ్రాలు ఉన్న ఒక సంచి తలపై పెట్టుకుని అతను బయటకు వస్తాడు)

కోడిపుంజు: నీ తలపై సంచి ఎందుకు ఉంది? పిల్లలు నిన్ను చూడలేకపోతున్నారు.

గుబ్బము: ఒక్క నిమిషం ఆగు, కానీ వాళ్ళు నవ్వుతారు. (గుబ్బము సంచి తీయటం కోసం ఒక్క నిమిషము సన్నివేశం నుండి పక్కకు వెళ్తుంది, మరియు తిరిగి వస్తుంది.) నేను దారుణమైన తప్పు చేశాను. నేను మార్చాలనుకున్నాను. నేను మారటాన్ని ఎంపిక చేసుకున్నాను...నా క్రాఫ్ ని... తరువాత నేను నా సొంత శైలి చేసుకుంటే బావుంటుంది అని అనుకున్నాను. కత్తెర తీసుకొని కత్తిరించుకున్నాను... నిశ్చయంగా నేను నా జుట్టుని చిందరవందరగా చేసుకున్నాను.

కోడిపుంజు: (నవ్వు ఆపుకుంటూ.) నీవు దీని గురించి బాధపడాలి అని తెలుసు. కానీ మనము మారగలము అని నేర్చుకున్నది, మనము ఎలా కనిపిస్తామో దానిని మార్చుకోవాలని కాదు. ఏదో ఒక సమయంలో మనము తప్పుగా ఆలోచించాము మరియు తప్పు చేసాము. మనకి శిక్ష అవసరము, బైబిల్ రోమన్లు 3:23 లో చెప్పినట్లు, "మనము పాపాలు చేశాము" మరియు రోమన్లు 6:23 లో చెప్పినట్లు "పాపము యొక్క ఫలము మరణము, కానీ దేవుని బహుమతి శాశ్వత జీవితము."

గుబ్బము ఆహ్! అది మన జీవన విధానాన్ని మార్చేస్తుంది.

కోడిపుంజు ఖచ్చితంగా.

గుజ్జము నేను వెళ్లాలని అనుకుంటున్న!  నీవు నాతో కాగితం దుకాణానికి వస్తావా?

కోడిపుంజు  తప్పకుండా,  నీవు ఏమి కొంటావు?

గుజ్జము  నా జుట్టు కోసం జిగురు.

కోడిపుంజు  అది తెలివితక్కువ పని!

గుజ్జము  (గుజ్జంలా నవ్వుతూ)  అది జోక్ హ హ హ.

# పాఠం 3

## శీర్షిక:

**విధేయతగా ఉండటాన్ని ఎంచుకున్నాను**

**పీటర్ అతని కాల్ ని అందుకుంటాడు**

**మత్తయి 4:18-22**

## పద్యం

**“నేను నా తండ్రి ఆజ్ఞలు పాటించి ఆయన ప్రేమలో నిలకడగా ఉన్నట్టే, మీరు కూడా నా ఆజ్ఞలు పాటిస్తే నా ప్రేమలో నిలకడగా ఉంటారు.” యోహాను 15:10**

## ట్రిక్




**మీ ట్రిక్ పని చేయటానికి, మీకు ప్లాట్ ఫారం పై పారదర్శకమైన దారము మరియు 2 బెలూన్లు కావాలి. (ఒకటి విరిగిపోతే ఉండటానికి అదనపు బెలూన్లు తీసుకోండి.) చర్చిలో మిమ్మల్ని చూడటానికి ఎవరూ లేనప్పుడు ఈ ట్రిక్కును ముందుగా చాలా సార్లు సాధన చేయండి. నిశ్చయంగా మీకు సంగీతం గ్రూపు లేదా మరి ఇతరుల దారికి అడ్డం రాకుండా ఉండే ప్రదేశం కావాలి మరియు ట్రిక్కుని ముందుగానే ఎవరూ చూడకూడదు. మీ అద్భుతమైన పారదర్శక దారాన్ని చర్చి ఒక వైపు నుంచి ఇంకొక వైపుకి కట్టండి. దారాన్ని ఒక వైపు కట్టే ముందు ఒక చిన్న స్ట్రా (కట్ చేసిన) లాగ చిన్న కాగితం గొట్టాన్ని తయారుచేసి దారానికి పెట్టండి. సూచించిన సమయంలో మీరు బెలూన్ ని ఊదుతారు, దాన్ని మూయకుండా స్ట్రా కి టేపుతో అతికించండి.(గట్టి టేపుతో అంటిస్తున్నప్పుడు దాన్ని మూసి ఉంచటానికి ఎవరైనా పిల్లవాడు లేదా ఉపాధ్యాయుడు సహాయం చేయవచ్చు.)**

## ప్రధాన పాఠము

**“ఫార్మ్ కి వె ళదాము!!!” విబిఎస్ మూడవ రోజుకి స్వాగతము. విబిఎస్ మొదటి రెండు రోజుల ప్రశ్నలకు సమాధానాలు మీలో ఎంతమందికి తెలుసు? తీగ ఎవరు? ఏసు. మరియు కొమ్మలు ఎవరు? మనము. చాలా మంచిది!**

ఈ రోజు మనము పద్యంలోని ఈ వాక్యం గురించి నేర్చుకుందాము…" నేను తీగని మరియు మీరు కొమ్మలు. మీరు నాలో ఉంటే మరియు నేను మీలో…"



దీని అర్థం ఏమిటి? మనము అతనితో అనుసంధానము అయ్యి ఉండాలని ఏసు క్రీస్తు కోరతాడు. మనము అతనిలో ఉండాలి, అప్పుడప్పుడు ప్రార్థించటము, లేదా చర్చిలో మాత్రమే బైబిల్ చదవటం కాదు….అన్ని వేళలా అతనికి అనుసంధానమై ఉండాలి. కష్టమైన భాగము ఏమిటంటే…. దీన్ని మనము ఎలా చేయాలి??? తీగకి అనుసంధానం కావలసిన చోటు చాలాముఖ్యము ఎందుకంటే ఇక్కడ నుంచే కొమ్మలు వాటి బలాన్ని పొందుతాయి. నిజానికి విరిగిన మరియు అనుసంధానము లేని మొక్క ఏదైనా, ఎండిపోయి చనిపోతుంది.

మీరు మరియు నేను స్వతంత్రంగా ఉండాలని, మరియు పట్టణంలో జీవించటం నేర్చుకోవాలని లేదా తరగతిలో ప్రధమస్థానానికి రావాలని కోరుకుంటాము. ఇతరులు మనల్ని మోసం చేయకూడదని మనము కోరుకుంటాము. ఇతరులు మనకి ఆదేశాలు ఇవ్వటం, మనము ఏమి చేయాలో చెప్పటం మనకి ఇష్టం ఉండదు. మన జాగ్రత్త మనమే చూసుకోవటం మరియు ఒంటరిగా బయటకి వెళ్లటాన్ని ఇష్టపడతాము. కానీ బైబిల్ స్పష్టంగా చెపుతుంది, ఏసు మన గురించి జాగ్రత్త తీసుకోవాలని కోరతాడు. మన కోసం చూడాలని, అనుసంధానం అయి ఉండాలని, మరియు మన చుట్టూ ఉన్న చెడు విషయాల నుంచి మనల్ని రక్షించాలని కోరుకుంటాడు. మనము ఏసుకి అనుసంధానం కావాలి మరియు అదే విధంగా ఉండాలి!

శారీరకంగా అనుసంధానం అయ్యే మార్గం లేనప్పుడు, మనము అతనితో ఎలా అనుసంధానం అవగలము? దీనికి ఈ రోజు పద్యము సహాయం చేస్తుంది: "నా తండ్రి ఆదేశాలను నేను పాటించి అతని ప్రేమని పొందినట్లు, నా ఆదేశాలను మీరు పాటిస్తే, నా ప్రేమ పొందగలుగుతారు." జాన్ 15:10 మనము అనుసంధానమై ఉన్నామని ఆలోచించటం తేలిక, కానీ నిజంగా ఎవరైనా ఏసుకి అనుసంధానమై ఉన్నారా లేదా అని తెలుసుకోవాలంటే అతని చర్యలను చూడాలి. దేవునికి మనలను అనుసంధానించేది మన విధేయత.

(ట్రిక్)

బెలూన్ ను మరియు అది సూటిగా ఎలా వెళ్లగలుగుతుందో చూడండి. (దారం పైన టేపు చేయబడిన బెలూన్ ను పంపండి) ఇప్పుడు ఈ బెలూన్ ను చూడండి. (ఒక లూజ్ బెలూన్ ను చూడండి) ఏ బెలూన్ నేరుగా వెళ్ళింది? మన జీవితాలలో విధేయత మనలను సూటిగా ఉండేలా చేస్తుంది, ఈ బెలూన్ లాగే. మీరు ఏసు క్రీస్తు కి అనుసంధానమై ఉండగలరా, మరియు చక్కగా జీవించటానికి కావలసిన సహాయం పొందగలరా?

విధేయత యొక్క సారాంశము. ఇవి ప్రాధమిక అంశాలు…

• ఏసు మనల్ని చూడగలడు మరియు తెలుసుకోగలడు.
• ఏసును మన హృదయంలోకి ఆహ్వానించటం ద్వారా అనుసంధానాన్ని ప్రారంభించవచ్చు.
• ఏసు కి మన స్పందన విధేయత.
• మనము ప్రతి రోజూ అతనికి అనుసంధానమై ఉండాలి.

• జాన్ 15 చెప్పినట్లు మనము ఏసులో ఉండాలి .

ఒంటరిగా నడవవద్దని మరియు తనతో అనుసంధానమై ఉండమని ఏసు కోరతాడు. పీటర్ చేయటం చూసినట్లు, విధేయులై ఉండటానికి వేగంగా అన్నిటినీ వదిలి మనము విధేయతతో స్పందించవచ్చు. అనుసంధానమై ఉందాము! విధేయతగా ఉండటాన్ని ఎంచుకుందాము!

# రొటేషన్ స్టేషన్లు

## సీలో తరగతి

### ప్రశ్నలు మరియు జవాబులు:




1. ఏసు క్రీస్తుతో అనుసంధానమై ఉండటానికి మరియు మీరు విధేయులని చూపటానికి, బైబిల్ చదవటం మరియు ప్రార్థించటము కాకుండా, మీరు ఇంకా ఏమి చేస్తారు?

ప్రార్థించటము, బైబిల్ చదవటం, ఆదివారం చర్చికి వెళ్ళటం మరియు ఉపవాసము విధేయత చూపటానికి చాలు అని చాలా మంది క్రైస్తవులు అనుకుంటారు. కానీ మనము ఏసు శిష్యులము ఐతే, ఆయన చెప్పినవి మనము సాధన చేయాలి అని మరచిపోతాము. ప్రతి రోజు మనకు పాఠశాల లేదా పనిలో ఉన్నప్పుడు దేవునికి విధేయత చూపవలసిన సందర్భాలు వస్తాయి.

2. తదుపరి విబిఎస్ లో మీరు ఉపాధ్యాయులుగా ఉండటానికి దేవుడు మీకు ప్రేరణ కలిగిస్తాడు. కానీ మీరు బాగా చదివి పాఠశాలలో మంచి గ్రేడ్లు సంపాదించకపోతే పని చేయలేరని మీ అమ్మ చెప్తారు. మీరు ఎవరికీ విధేయత చూపుతారు?


ఒకరు ఇంకొకరిని విమర్శించకుండా మీ విద్యార్థులతో నిష్పక్షపాతంగా చర్చించటానికి ప్రయత్నించండి. వారు మీతో మనసు విప్పి మాట్లాడటానికి సహాయపడేలా మీ తప్పులు మరియు వైఫల్యాలను వారితో పంచుకోండి. ఉదాహరణకు, మీరు పరీక్షకు చదవకుండా తప్పి తరువాత సమస్యలు తెచ్చుకుంటే, లేదా దారుణమైన స్థలాలలో లేదా సక్రమం కాని మనుష్యుల వద్ద మార్గదర్శకత్వం కోరితే వారికి చెప్పండి.

3. దేవుని మాటను పాటించకుండా మీరు ఏసుకి ఏమి సాకు చెప్తారు? బహుశా మీకు ప్రబోధించే సామర్థ్యం లేదని, మీరు స్త్రీ అని, లేదా మీ కుటుంబంలో మీరు మాత్రమే క్రిస్టియన్లు అని చెప్తారా?


బైబిల్ లో దేవునికి విధేయత చూపకుండా ఉండటానికి సాకులు చెప్పే కొన్ని పాత్రలను మనము చూస్తాము, కానీ మనకి కొన్ని లేదా ఎటువంటి నైపుణ్యాలు లేకపోయినా పర్వాలేదు. మీ జీవితాన్ని ఉపయోగించుకునేందుకు మీరు పరిపూర్ణులై ఉండాలని ఏసు క్రీస్తు అడగరు. ఆయన విధేయతని కోరుతారు. మోసెస్ సరిగా మాట్లాడలేను అన్నాడు, గిడోన్ ఎవరో ఎవరికీ తెలియదు, మరియు డేవిడ్ చిన్నవాడు!





| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| పీ | ఉం | డేం | ప్రే | మో | కు | ట | ర్ | ఆ |
| ట | దే | హ్యా | మ | ద్రా | క్ష | తీ | గ | దే |
| ర్ | శా | చు | ద | జు | గు | బై | ల్ | శా |
| జు | టిం | శా | ప్రే | య | జ్జి | దు | పుం | లు |
| పా | ఉం | ల్ | క్ష | జ్జి | ము | పా | మ్మ | జు |
| ద్రా | డేం | కో | డి | పుం | జు | కొ | బై | దే |
| క్ష | దు | శా | క్షం | కో | మ్మ | లు | బి | పా |
| తీ | కు | మో | హ్యా | ట | య | ము | ల్ | పుం |



## పీటర్ తో పిక్నిక్:

### చేప



వస్తువులు:

- మీ ఇష్టం వచ్చినట్లు చేసిన చతురస్రపు బ్రెడ్.
- అర్థ చందమామలా కత్తిరించిన క్యారట్ ముక్కలు.
- బాగా సన్నగా కత్తిరించిన దోసకాయ ముక్కలు.
- వృత్తాలుగా కత్తిరించిన హార్డ్ బాయిల్ చేసిన గుడ్డు.

కావాలంటే: నల్ల ఆలివ్ ముక్కలు

సూచనలు:

- మీ ప్రతి విద్యార్థికి తయారు చేసిన చతురస్రపు బ్రెడ్.
- మీ చేపని అలంకరించటానికి క్యారట్లు, దోసకాయలు, ఉడకపెట్టిన గుడ్డు లేదా మీకు ఇష్టమైన ఏ కూరగాయలు అయినా ఉపయోగించవచ్చు.
- గుడ్డుని కళ్ళకి, క్యారట్లను పొలుసులకి, మరియు మొప్పలకి దోసకాయను ఉపయోగించవచ్చు.
- మనం తిందాము!

### పీటర్ తో నాటకము:

పీటర్ అతని కాల్ ని అందుకున్నాడు (మాథ్యూ 4: 18-22)

సన్నివేశము:




ఏసుని తాను ఎలా కలిసానో ప్రేక్షకులకి ప్రకటించాలని పీటర్ అనుకుంటాడు. ఈ స్కెచ్ చాలా సరళమైనది, ఆ సంఘటనల గురించి మాట్లాడేటప్పుడు పీటర్ కేవలము ఒక వైపు నుండి ఇంకొక వైపుకి మాత్రమే నడుస్తాడు. (ఏసు ఈ రోజు నటించాడు, రేపు కూడా)

- నా స్మార్ట్ G5 నుండి నేను ఇంటర్నెట్ ను బ్రౌజ్ చేస్తున్నాను, ఉద్యోగం కోసం నా పేజీని నవీకరించడాన్ని కొన్ని సాధనాలకు గూగుల్ లో వెతుకుతున్నాను.
- మీలో కొందరికి తెలిసినట్లు, ఆన్లైన్ లో ఆడే ఆటగాళ్లకు వచ్చే సమస్యలు పరిష్కరించటానికి సహాయం చేసే వెబ్ పేజీ కోసం పని చేస్తాను.
- నేను ఇంటర్నెట్ లో ఉండగా ఏసు అనే వ్యక్తిని కనుగొన్నాను, అతనికి అద్భుతమైన కూల్ ఇంటర్ఫేస్ తో ఒక క్రిస్టియన్ పేజీ ఉంది. అతని పేజీలో హిల్సాంగ్  సంగీతము,జాన్ మాక్స్వెల్ మరియు రిక్ వారెన్ వంటి రచయితల పుస్తకాల నుండి బోధనలు ఉన్నాయి.

• ఏసుతో నేను వాట్సాప్ లో చాట్ చేస్తుండగా, అతని ఫ్యాన్ పేజీని లైక్ చేయమని ఆహ్వానించాడు మరియు ప్రజలు కేవలం ఆడటానికి కాకుండా వారి విశ్వాసానికి సేవ చేయటానికి తనతో కలవమని ఆహ్వానించాడు.

• అదే రోజు నేను నా ఉద్యోగానికి రాజీనామా చేసాను మరియు జీతం రాకపోయినా ఏసు వద్ద పని ప్రారంభించాను. అతను ఇవ్వచూపిన ఉద్యోగాన్ని తీసుకునేందుకు నేను అన్నిటిని వదిలేసాను.

• ఆ రోజు నుంచి... ఏసు యొక్క శిష్యునిగా నా జీవితం గొప్పగా ఉంది! ఆ రోజులలో ఏసు ఎంత ప్రసిద్ధి పొందాడో నాకు తెలియదు, కానీ ఇప్పుడు నాకు తెలుసు. మేము ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆయనను ప్రేమిస్తారు మరియు ఆయన అతి గొప్ప అంతర్జాతీయ నాయకుడు అని అనుకుంటారు.

## బార్న్ చేతి కళలు:

### బార్న్




1. బార్న్ మరియు మెమరీ పద్యాన్ని డౌన్లోడ్ చేసుకోండి. కావాలంటే బార్న్ ను ఎర్రటి కాగితంపై ప్రింట్ చేయండి. పద్యాన్ని తెల్లని కాగితంపై ప్రింట్ చేయండి.
2. స్ట్రా తయారు చేయటానికి, 6 సెంటీమీటర్ల ఉన్న 6 రింగులు తిరిగిన పసుపు రిబ్బన్ ముక్కలు తీసుకుని ప్రతి వైపు 3 అతికించండి మరియు 2. 5 సెంటీమీటర్ల ముక్కలు 6 తీసుకొని చిన్న కిటికీపై అతికించండి.
3. బైబిల్ కాలపు వాచకం ఉన్న కాగితానికి రంగులు వేసి పెద్ద దీర్ఘ చతురస్రము వెనుక అతికించండి.
4. కావాలంటే అలంకరణకు గ్లిట్టర్ ఉపయోగించవచ్చు.

### సంజ్ఞలతో కరచాలనాలు




రోజు 3: చేప
మీ అరచేతులను కలపండి
(చేప ఈదుతున్నట్లుగా చేతులను కదపండి ...)
3 సార్లు చేతులతో చప్పట్లు కొట్టండి, చివరిసారి కలిపి ఉంచండి
ఎడమ చేతులని కలిపి ఉంచండి
కుడి చేయి పైకి, మధ్యకి, క్రిందకి మరియు మధ్యలోకి కదులుతుంది.

## ద్రాక్షతోట ఆటలు

### అడ్డంకుల రేసు










అడ్డంకులతో ఒక ట్రాకును తరగతి ముందు నిర్మించండి. మీరు ఈ వస్తువులను ఉపయోగించవచ్చు: కాగితం సంచులు, ప్రతి పిల్లవాడు తన కాలిని పెట్టి తీయాలి; ఒక సరస్సును ఏర్పాటు చేయటానికి తాడుతో వృత్తం చేయండి, పిల్లలు దీనిపై గెంటాలు; డిస్పోజబుల్ ప్లేట్లతో దారిని తయారు చేయండి, పిల్లలు ప్రతి ప్లేటుపై అడుగు వేయాలి; కట్టెల కుప్పను తయారు చేయండి, పిల్లలు దానిపై నుండి వెళ్ళాలి; వేరు వేరు ఎత్తులలో చెట్టు నుండి బెలూన్లను కట్టండి, వాటిని తాకకుండా పిల్లలు క్రింద నుండి వెళ్ళాలి. పిల్లలు ఈ అడ్డంకుల దారిలో ఒకొక్కరే లేదా జట్టుగా ప్రయాణించాలి, ఎంత సమయం పట్టిందో రికార్డు చేయాలి. పూర్తి జట్టు పాల్గొన్నదని నిర్ధారించుకోండి; ఒకరికి ఒకరు సహాయం చేసుకోవచ్చు. కప్పు గంతులు, చుట్టూ తిరగటం మొదలైన అదనపు కార్యకలాపాలను కూడా జోడించవచ్చు. మొదట లేదా వేగంగా ప్రయాణాన్ని పూర్తి చేసిన జట్టు విజేత అవుతుంది.

## సంగీతము మరియు తోలుబొమ్మల ప్రదర్శనతో ముగించటము



గుఱ్ఱము: చూడు కోడిపుంజు! విబిఎస్ పిల్లల కోసం నేను కేకు తెచ్చాను! (గుఱ్ఱము ఒక ఫ్లాట్ కేకుతో వస్తుంది. మీరు ఒక కార్డుబోర్డు వృత్తాన్ని తయారు చేసి మరీ అంత అందంగా అలంకరించకండి.)

కోడిపుంజు: కానీ అది కుకీలా కనిపిస్తోంది మరియు అలంకరణలు కూడా అసహ్యంగా ఉన్నాయి. అది అన్ని కేకులు మరియు బ్రెడ్లలాగా పొంగి స్పాంజీగా ఎందుకు కాలేదు?

గుఱ్ఱము: నేను ఫేస్బుక్ లో కేకు ఎలా చేయాలి అన్న వీడియో చూస్తున్నాను మరియు విబిఎస్ పిల్లల కోసం తయారుచేస్తే బాగుంటుందని అనుకున్నాను, అందుకని ఓవెన్ ని ముందుగానే వేడి చేసి, పదార్థాలన్నిటినీ సేకరించి తయారు చేయటం ప్రారంభించాను.

కోడిపుంజు: గుఱ్ఱం, అన్ని పదార్థాలను ఉపయోగించి అన్ని అవసరమైన దశలను అన్నిటినీ అనుసరించావా?

గుఱ్ఱము: నేను స్వతంత్రంగా మరియు సృజనాత్మకంగా ఉండాలని అనుకున్నాను, ఎందుకంటే నా వద్ద వెనిలా మరియు బేకింగ్ పౌడి లేదు. ఆ పదార్థాలు వాడకపోతే ఏమీ తేడా ఉండదు మరియు ఎవరూ గమనించారు అని అనుకున్నాను. అలంకరణ భాగంలో కూడా కొన్ని దశలను మానేశాను.

కోడిపుంజు: గుజ్జిమా దీనిని అవిధేయత అంటారు మరియు మనము జాన్ 15:10 లో నేర్చుకున్నది గుర్తు చేసుకో, "నేను నా తండ్రి ఆదేశాలను పాటించి అతని ప్రేమని పొందినట్లు, మీరు నా ఆదేశాలను పాటించి, నా ప్రేమను పొందండి." గుజ్జిము: అంటే, ఏసు తన తండ్రికి విధేయుడిగా ఉంటాడా?

కోడిపుంజు: తప్పకుండా, అతని ఉదాహరణను మనము అనుసరించాలి. లేకపోతే, కేకు తయారీలో కొన్ని దశలకి నీవు విధేయత చూపకపోతే ఏమి జరిగిందో చూడు.

గుజ్జిము: ఓహ్! నన్ను క్షమించు! నేను చేసిన కప్పు కేకులు తినకుండా ఉంటేనే మంచిది అనుకుంటాను.

కోడిపుంజు: ఏమిటి? ఇప్పుడు చెపుతున్నావా! నేను 3 తిన్నాను!

గుజ్జిము: అయ్యో! నీవు నేరుగా డాక్టర్ దగ్గరకి వెళ్ళు. ఎందుకంటే చాక్లెట్ మరియు మట్టి ఒకే రంగులో ఉంటాయి

# పాఠము 4

## శీర్షిక:

నేను చర్య తీసుకోవాలని ఎంచుకున్నాను


పీటర్ శక్తితో ప్రబోధిస్తాడు

అపొస్తలుల కార్యములు 2:14-41

## పద్యము

"మీరు నన్ను కోరుకోలేదు. మీరు వెళ్ళి ఫలవంతం అవ్వాలని, మీ ఫలం నిలకడగా ఉండాలని నేను మిమ్మల్ని ఎన్నుకొని నియమించాను. నా పేరిట మీరు తండ్రిని ఏది అడిగినా ఇవ్వాలని ఇది చేశాను." యోహాను 15:16

## ట్రిక్



ఈ ట్రిక్ కోసం మనకి 2 ఒకే పోలికలున్న కవర్లు కావాలి. పెద్ద జట్టు ఉంటే కార్డు స్టాక్ నుండి భారీ కవరు తయారు చేయాలి. మీ మ్యాజిక్ కవరు చేయటానికి, 2 ఒకే పోలికలున్న కవర్లు ఉపయోగించండి. ముందరి వైపు కత్తిరించి, కొన్ని ముఖ్యమైన మాటలు మరియు దయగల చర్యలు ప్రింట్ చేసి ఉన్న కొన్ని రంగుల కాగితాల ముక్కలు లోపల దాచిపెడుతూ ఇంకొక కవర్లో పెట్టండి. కవరు ఖాళీగా ఉన్నదని మీరు చూపగలరు. సూచించిన క్షణములో, కవరు ఒక వైపు చించి, మీరు రంగుల ముక్కలను బైటకి తీయండి. ఈ ట్రిక్ కోసం మీరు బాగా పనిచేయాలి, మీ వద్ద కేవలం 1 ఖాళీ కవరు ఉన్నట్లు మీరు నటించాలి. మీ విబిఎస్ లో బాగా చేయటానికి, దీనిని రహస్యంగా చాలా సార్లు ప్రయత్నించండి.

## ప్రధాన పాఠము

"ఫార్మ్ కి వెళదాము" విబిఎస్ కి మీకు పునః స్వాగతము, మన సమయం ముగుస్తోంది కనుక, ఈ వారం పాఠాలు మీకు గుర్తు ఉన్నాయో లేదో చూద్దాము. తీగ ఎవరు? ఏసు! మరియు కొమ్మలు ఎవరు? మనము! మనము ఏమి చేయాలి? అనుసంధానం అయి ఉండాలి!

సరే, ఇప్పుడు సమయం పద్యంలో ఇంకొక భాగాన్ని చూడటానికి…." నేను తీగను మరియు మీరు కొమ్మలు. నేను మీలో ఉన్నట్లు మీరు నాలో ఉంటే, మీరు అధిక ఫలాన్ని పొందగలరు;" … దీని అర్థం ఏమిటి??? మనము వాస్తవంగా మొక్కలు కానప్పుడు, ప్రపంచంలో ఫలము పొందటం అంటే అర్థం ఏమిటి???



ఒక మొక్క ఎలా పని చేస్తుందో చూస్తూ ప్రారంభిద్దాము. ఇది వరకు చెప్పినట్లు, పళ్ళు కొమ్మల నుండి వస్తాయి మరియు తీగ నుండి కాదు. ఏసు స్వర్గం నుండి పళ్ళు పుట్టించగలడు, కానీ తీగ నుంచి పండు పుట్టనట్లుగానే, అది దేవుని ఆలోచన కాదు. పండు పుట్టించటానికి ఏసు మనకి సహాయం చేస్తాడు, కానీ అది మన మాటలు మరియు చర్యల ద్వారా రావాలి. మనము చర్య తీసుకోవటాన్ని ఎంచుకోవాలి!

కొమ్మలలో పళ్ళను పుట్టించటానికి ఒక మొక్కకి ముఖ్యమైన విషయము ఏమిటి??? మొదట, మీరు ఆరోగ్యంగా ఉండాలి. రెండు, మనము వేచి ఉండాలి. తీగ పైన ఫలాలకి వేరు వేరు సమయాలు ఉంటాయి, ఉదాహరణకి, సంవత్సరంలో ప్రతీ వారమూ తాజా మరియు పండిన ద్రాక్షపళ్ళు దొరకవు. పండుకి ఒక కాలము ఉంటుంది. కొమ్మల పై ఉండే రుచికరమైన భాగము పండు, ఎందుకంటే దానికి నీరు, సూర్యరశ్మి మరియు మంచి నెల ఉంది. మన జీవితాలు, దయగల చర్యలు, ప్రత్యేకమైన విషయాలు, దయగల దృక్పధం, మరియు అన్ని రకాల రుచిగల మరియు దయగల విషయాల నుంచి వచ్చే మనలోని ఫలము చాలా రుచికరమైనది. మనము తీగతో: అంటే ఏసుతో అనుసంధానమై ఉంటే మనము అన్ని రకాల దయగల విషయాలు చేయటము తేలిక.

(ట్రిక్)

చాలా మంది అనుకోవచ్చు, క్రిస్టియన్ లా ఉండటం విసుగ్గా ఉంటుంది మరియు మనము చేయటానికి ఏమీ ఉండదు అని. ఇది పూర్తిగా ఈ కవరులాగే, ఖాళీగా కనిపిస్తుంది! కానీ అలా ఉండదు! దేవుడు మనకి చేయటానికి చాలా ముఖ్యమైన పనిని ఇచ్చాడు! (కవరు రెండవ వైపు తెరిచి రంగుల ముక్కలను బయటకు లాగండి. మనము చేయగలిగే కొన్ని పనులను చదవండి మరియు వాటిని ప్రేక్షకులపై విసరండి.)

జాన్ 15: 8 చాలా ప్రత్యేకమైన దాన్ని కూడా పేర్కొన్నాడు; ఏసుతో అనుసంధానమై ఉంది మరియు మంచి ఫలాలను తయారుచేసి, కీర్తిని ప్రభువుకి ఇస్తాము! ఈ రోజు తరువాత పీటర్ యొక్క జీవితంలో ఒక ఉదాహరణని చూద్దాము. దేవుడు మంచివాడని ప్రజలు అనగలరు, మరియు ఇతరులకు మంచి చేస్తూ, వారు నిన్ను మరియు నన్ను చూస్తూ దేవుని గౌరవిస్తారు. అది అద్భుతం!!! మీరు, నేను దేవునికి ధన్యవాదాలు చెప్తూ, ఫలాల్ని మోస్తూ, మరియు మీ నమ్మకాన్ని చర్యలలో పెట్టాలి. మనము చర్యలు తీసుకోవడాన్ని ఎంచుకోవాలి!

# రొటేషన్ స్టేషన్లు

## సీలో తరగతి

### ప్రశ్నలు మరియు సమాధానాలు:





1. క్రిస్టియన్ల కంటే క్రిస్టియన్లు కాని స్నేహితులు ఎక్కువగా ఉండటం మీ చర్యలను ఎలా ప్రభావితం చేస్తుంది? నిశ్చయంగా, తన పిల్లలు ఇతర క్రిస్టియన్లతో కలవటాన్ని దేవుడు ఇష్టపడతాడు. మీరు చూసినట్లే ప్రపంచాన్ని చూసే వారి మద్దతు మీకు కావాలి. క్రిస్టియన్లు తీసుకునే మార్గంలో మన క్రిస్టియన్లు కాని స్నేహితులు నిర్ణయాలు తీసుకోరు. దీని అర్థము క్రిస్టియన్ స్నేహితులు సంపూర్ణులు లేదా తప్పులు చేయని వారు లేదా అసంతృప్తి కలిగించని వారు అని కాదు. కానీ వాస్తవంగా దేవుని అనుసరించే వారు గట్టి స్నేహితులు మరియు మీరు కోరినప్పుడు దేవుని మాటల ప్రకారము మీకు సలహా ఇస్తారు.

2. ఎక్కువ కాలం ఉండే ఫలాల్ని మోయటం అంటే అర్థం ఏమిటి? చాలా కాలం ఉండే ఫలాల్ని మన జీవితంలో మోయాలి అని బైబిల్ లో మనము చదివినప్పుడు, సువార్తను పంచుకోవాలని మరియు ఇతరులు ఏసుని రక్షకుడిగా అంగీకరించాలని ఊహిస్తాము. కానీ దీని అర్థం మంచి పనులను చేయటం, మన చర్యలను మార్చుకోవటం, చెడ్డ అలవాట్లను వదిలి వెయ్యటం మొదలయినవి ఫలాలను మోయటానికి మార్గాలు. ఒక బామ్మకి తాను కొన్న వస్తువులను ఇంటికి చేరవేయటం ద్వారా సహాయం చేయవచ్చు, మీ తమ్ముడికి అతని పాఠశాల కోసం హోమ్ వర్క్ పూర్తి చేయటానికి సహాయం చేయవచ్చు, లేదా ఎక్కువగా లేని వాళ్ళకి పాఠశాలలో ఒక క్యాండీని కొని ఇవ్వవచ్చు.

3. మీరు సరిగ్గా ప్రవర్తించిన కథను మరియు అది దేవుడు మరియు ఇతరులతో మీ సంబంధాన్ని ఎలా ప్రభావితం చేసిందో పంచుకోండి. మన ప్రవర్తనను ఎంచుకోవడం అనేది ప్రతి రోజులో మనము తీసుకునే అతి చిన్న నిర్ణయము, ఒక బుల్లీ నుండి దాక్కోవటం లేదా పారిపోవటానికి బదులుగా పిల్లవాడిని రక్షించటం వంటివి. మనము సరిగ్గా ప్రవర్తించటానికి దేవుడు సహాయం చేస్తాడు. చాలా సార్లు, ఇది మన అహంకారాన్ని అధిగమించటము. ఇది భవిష్యత్తులో మనము మెరుగైన నిర్ణయము తీసుకునేందుకు స్వీయ నియంత్రణ కలిగి ఉండటానికి సహాయం చేస్తుంది.



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| కా | ర్య | చూ | క | డు | కు | మా | రు | లు |
| కీ | ర్తి | పు | పం | త్మ | పీ | మా | డు | కీ |
| న | ర్ | లు | త | ప్రా | పం | త్మ | ర్తె | ల |
| మ్మ | ల | ప్ర | కా | ర్య | క | లా | పా | లు |
| క | కీ | పీ | బో | డు | ట | యు | మా | రు |
| ము | ర్య | ట | త్మ | ధిం | ర్ | వ | ము | త్మ |
| పీ | పం | ర్ | ప్రా | ర్థిం | చు | త | ఆ | ము |





సూచించిన భావంతో ప్రతి బొమ్మ మరియు పదము దీర్ఘ చతురస్రాన్ని రంగులు వేయండి

| | |
|---|---|
| నేను డబ్బు కనుగొన్నాను | నేను పద్యం జ్ఞాపకం విఫలమైంది. |
| రేపు పాఠశాల | నా బెస్ట్ ఫ్రెండ్ దూరంగా వెళ్ళాడు |
| నేను ఏడుపు శిశుమ చూస్తున్నాను | ఎవరో నా గురించి అబద్ధం |
| ఇది నా పుట్టినరోజు | ఒక ఆహ్లాదకరమైన చిత్రం చూడటం |

ఉదాహరణ: ఈత నాకు ఆనందాన్ని ఇస్తుంది. నేను దానికి ఆకుపచ్చ రంగు వేస్తాను.

| | |
|---|---|
| నేను నా పిల్లిని కోల్పోయినప్పుడు | ఒక సాలీడు |
| నేను గందరగోళంగా ఉన్నప్పుడు | ఇంట్లో ఏమీ చేయడం లేదు |
| నక్షత్రాలు చూడటం | నేను ఒక గాజు విరిగింది |

## పీటర్ తో పిక్నిక్:

### పండ్లను కుచ్చే పుల్లలు



**పదార్థాలు:**

- స్కివర్స్ లాంటి పుల్లలు
- వివిధ రకాల పళ్ళు

**సూచనలు:**

- పళ్ళను చిన్న చతురస్రాలుగా కోయండి.
- ప్రతి ఒక్క విద్యార్థికి ఒక పుల్ల ఇవ్వండి.
- వారికి ఇష్టమైన పళ్ళు తీసుకొని పుల్ల నిండిపోయే వరకూ దానిలో దూర్చమని సూచించండి.
- మనము ఆనందిద్దాము!

### పీటర్ తో నాటకం:

**పీటర్ శక్తితో ప్రభోదిస్తాడు (అపొస్తలుల కార్యములు 2: 14-41)**




సన్నివేశం: పీటర్ కి ఇప్పుడు మెక్సికో నుంచి పాడ్కాస్ట్ ప్రారంభించటానికి చక్కని అవకాశం ఉంది (ఇంటర్నెట్ ప్రసారాలు). (మెక్సికో కి బదులుగా మీ దేశం పేరు ఉపయోగించండి) అతను కొన్నిసార్లు సొంత వీడియోలు తీస్తాడు మరియు యుట్యూబ్ లో అప్లోడ్ చేస్తాడు. ఒక రోజు యూట్యూబ్ కోసం ఒక ప్రత్యేక వీడియో తీస్తుండగా (అతని వీడియోలు ఏసు పేజీ కి లింక్ చేయబడి ఉంటాయి) ఒక ప్రసిద్ధ సిఎన్ఎన్ జర్నలిస్ట్ అతని ఆఫీస్ కి వస్తాడు. పీటర్ యొక్క వీడియో ను అంతర్జాతీయంగా వార్తలలో ప్రసారం చేయమని మరియు అతనేమీ చేస్తాడో మరియు అతని వెబ్సైటు గురించి చెప్పమని అవకాశం ఇస్తాడు.పీటర్ కి ప్రోత్సాహం లభించింది మరియు టెలివిజన్ కోసం రికార్డు చేయటానికి ప్రయాణిస్తాడు. (అతను టీవీ లో ఏమి చేయబోతున్నాడో పంచుకుంటూ పీటర్ ఆత్రుతతో ఉన్నట్లు చూపండి.)

- ప్రారంభంలో పీటర్ దేశంలోని ప్రేక్షకులకు అభివాదం చేస్తాడు, మరియు హఠాత్తుగా మెక్సికన్-స్టైల్ మరియాచి అరుపు అరుస్తాడు (మీ దేశం యొక్క ఏదైనా వాక్యము లేదా శబ్దాన్ని ఉపయోగించవచ్చు) అందరికీ అభివాదం చేస్తాడు.
- అతని ప్రసంగాన్ని ఒక ప్రవచనంతో ప్రారంభిస్తాడు, ప్రియమైన స్నేహితులారా...."చివరి దినాలలో, దేవుడు అంటాడు,

నేను నా ఆత్మను అందరు మనుష్యులపైన వంపుతాను.<br>
మీ కుమారులు మరియు కుమార్తెలు ప్రవచిస్తారు,<br>
మీ యువకులు దర్శిస్తారు,<br>
మీ ముసలివారు కలలు కంటారు.<br>
18 నా సేవకులు, పురుషులు మరియు మహిళలపైన కూడా<br>
ఆ రోజులలో నా ఆత్మని వంపుతాను,

మరియు వారు ప్రవచిస్తారు.
19 పైన స్వర్గాలలో నేను అద్భుతాలు చూపుతాను
మరియు క్రింద భూమిపై గుర్తులు,
రక్తం మరియు నిప్పు మరియు పొగ యొక్క తరంగాలు.
20 సూర్యుడు చీకటిగా మారతాడు
మరియు చంద్రుడు రక్తంగా మారతాడు
ప్రభువు యొక్క గొప్ప మరియు ఉజ్వలమైన రోజు వచ్చే ముందు.
21 దేవుని పేరు పిలిచే ప్రతి వాడూ
రక్షించబడతాడు.. "అపొస్తలుల కార్యములు 2:17-21

• అప్పుడు పీటర్, ఏసు గురించి పంచుకుంటాడు; మనము ప్రార్థించవలసిన ఒకే ఒక రాజులకు రాజు, మరియు ఇతర పలుకులతో వారిని హెచ్చరిస్తాడు.

చివరిలో, పీటర్ ఫలితాలని పంచుకుంటాడు:

పీటర్ యొక్క సందేశం అంతర్జాతీయ టెలివిజన్ లో ప్రసారం అవుతుండగా, పీటర్ యొక్క కొందరు స్నేహితులు సమావేశమై ఇంటర్నెట్ ఉపయోగిస్తూ, వారి ఆఫీస్ లో ప్రార్థన టెలితాన్ నిర్వహిస్తారు. పీటర్ యొక్క సందేశం గురించి అడుగుతూ ప్రజలు ఫోన్ చేశారు మరియు ఫోన్ ద్వారా వారు చాలా మంది ప్రజల కోసం ప్రార్థనలు చేశారు; నిజానికి, 3000 మంది ప్రజలు ఆరోజు కాపాడబడ్డారు!

(ఫలితాలతో ఉత్సాహం పొంది పీటర్ అరుస్తూ క్రిందకి మీదకి ఎగిరాడు.)

## బార్న్ చేతి కళలు:

### ద్రాక్షపళ్ళు



1. ఇంటర్నెట్ లో దొరికిన నమూనాను ఉపయోగించి, ప్రతి విద్యార్థికి 3 చొప్పున తెల్ల కాగితంపై ద్రాక్షపళ్ళను ప్రింట్ చేయండి.
2. స్టాంప్ లా ఉపయోగించటానికి క్యారట్ ను ఉపయోగించండి, దాన్ని పెయింట్ లో ముంచి మూడు ద్రాక్షపళ్లని క్యారట్ స్టాంపులతో అలంకరించండి.
3. చిన్న ఆకుపచ్చ క్రేప్ కాగితం లేదా టిష్యూ కాగితాన్ని ఫాన్లా మడచి పైన అంటించండి.
4. పైన వంకులు తిరిగిన ఆకుపచ్చ రిబ్బన్ ను అతికించండి.
5. చూపించిన విధంగా మూడు ద్రాక్షపళ్ళను మడచి అంటించండి.

### సంజ్ఞలతో కరచాలనాలు




**రోజు 4: పాసింగ్**

ఒక వ్యక్తి వేరొకరి వెనుక భాగానికి ఎదురుగా ఉండేలా, కుడి చేతులను పైకి ఎత్తి చప్పట్లు కొట్టండి మరియు నెమ్మదిగా తిరుగుతూ క్రిందకి చప్పట్లు కొట్టండి.

ఒకరు చేతులను వారి వెనుకకి చాస్తారు, అరచేతులు పైకి పెడతారు, మరి ఒకరు వాటిపై చప్పట్లు కొడతారు. లో 5 శైలి.

## ద్రాక్షతోట ఆటలు




### కార్టూన్ బేస్ బాల్



పిల్లలకి సరదాగా ఉండే బేస్ బాల్ యొక్క విభిన్నమైన వెర్షన్ ఇది. మీరు ప్రారంభించే ముందు, ఒకటి లేదా రెండు బ్యాట్లు తయారు చేయండి, రెండు డిస్పోజబుల్ ప్లేట్లను ఎదురు ఎదురుగా పెట్టండి, విద్యార్థి ఆమె/అతని చేయి పెట్టగలిగేలా మధ్యలో ఖాళీ వదలండి. మరీ గాలి ఎక్కువగా లేకపోతే, బంతిలా బెలూన్లను ఉపయోగించవచ్చు లేదా నిలిపిన కాగితంతో బంతిని తయారు చేయండి. బేస్ బాల్ యొక్క సాధారణ నియమాలను ఉపయోగించవచ్చు లేదా మార్చవచ్చు. చేయగలిగిన మార్పుకి ఒక ఉదాహరణ బేసెస్ సంఖ్య మార్చటం లేదా వెనుకకు పరిగెత్తటం.

## సంగీతం మరియు తోలుబొమ్మల ప్రదర్శనతో ముగించటం



కోడిపుంజు: హలో, మనము ఎంచుకోవటం నేర్చుకునేందుకు, మీరు మాతో ఉండటం బావుంది. నేను నా స్నేహితుని కోసం వేచి ఉన్నాను, కానీ అతను గందరగోళంలో ఉన్నాడు. (మీ తోలుబొమ్మలకి తగిన వాతావరణము కల్పించాలంటే, మీరు హాలీవుడ్ శైలు సంగీతాన్ని ఎంచుకోవచ్చు మరియు గుఱ్ఱం యొక్క ప్రవేశాన్ని ప్రకటించటానికి టాల్కమ్ పౌడరును వెదజల్లండి.)

గుఱ్ఱము: చెయ్యాలా వద్దా! ల్యూక్, నేను నీ తండ్రిని! (గుఱ్ఱము నల్లని అద్దాలతో ప్రవేశిస్తుంది) ఎవరికైనా ఆటోగ్రాఫ్ కావాలా? ఫోటోలు తీయకండి దయచేసి.

కోడిపుంజు: ఏమైంది నీకు, గుఱ్ఱము? ఆ చలువ కళ్ళద్దాలతో నీవు ఏమీ చూడలేవని ఖచ్చితంగా తెలుసు, మనము ఇప్పటికే విబిఎస్ లో ఉన్నాము.

గుబ్బము: నాకు తెలుసు కోడిపుంజు. (నటుని గొంతుతో) నేను నటించటాన్ని ఎంచుకున్నాను, ఎందుకంటే ఇది ఈ రోజు థీమ్.

కోడిపుంజు: గుబ్బము, దాని అర్ధము నీవు నటుడివి కావాలని ఎంచుకోవటం కాదు, అది బైబిల్ లోని జాన్ 15:16 చెప్పే విషయం గురించి, "నీవు నన్ను ఎంచుకోలేదు, కానీ నేను నిన్ను ఎంచుకున్నాను, నీవు వెళ్లి ఫలాన్ని మోసేలా నిన్ను ఎంచుకుని నియమించాను - చాలా కాలం ఉండే ఫలము." దేవుడు నిన్ను, నన్ను నటించటానికి ఎంచుకున్నాడు, కానీ థియేటర్ లో కాదు. మన చర్యలు దయని, ప్రేమని, నమ్మకాన్ని చూపేలా జీవించమని సూచించబడ్డాము మరియు అతను నిజంగా మనలో జీవిస్తున్నాడని చూపించాలి.

గుబ్బము: అంటే, అంటే నేను వెళ్లి భారీ బాస్కెట్ కొని దాన్ని పండుతో నింపక్కర్లేదు.

కోడిపుంజు: లేదు, అసలు అక్కర్లేదు, క్రీస్తు మనల్ని ప్రేమించినట్లు మనము ఇతరులను ప్రేమించటం ప్రారంభిస్తే, మనము అతనిలా ఉంటాము మరియు క్రీస్తులాగా ప్రవర్తిస్తాము.

గుబ్బము: ఐతే నాకొక సమస్య ఉంది!

కోడిపుంజు: ఏది ఉంది?

గుబ్బము: ఐతే, నేను ఆన్లైన్ లో ఒక టన్ను ద్రాక్షపళ్ళను ఆర్డర్ చేసాను. నేను చర్చికి చాలా పళ్ళు తేవాలని అనుకున్నాను తెలుసా.

కోడిపుంజు: ఓహ్, గుబ్బము నీవు ప్రత్యేకమైన దానివి. (ఇద్దరూ సన్నివేశం నుండి నిష్క్రమించారు)

# పాఠము 5

## శీర్షిక:

నేను ఆధారపడాలనుకుంటున్నాను


పీటర్ నీటి పై నడిచాడు

మత్తయి  14: 22-36

## పద్యం

"నేను ద్రాక్ష తీగ, మీరు కొమ్మలు. నాలో ఎవరు ఉంటారో, నేను ఎవరిలో ఉంటానో, ఆ వ్యక్తి అధికంగా ఫలిస్తాడు. ఎందుకంటే, నా నుంచి వేరుగా ఉండి మీరు ఏమీ చెయ్యలేరు." యోహాను 15:5

## ట్రిక్




ఈ ట్రిక్ కోసం మీకు కేవలం ఒక ఉత్తరం సైజు కాగితము మరియు సంచి కావాలి. పిల్లల ముందు, డ్రాయింగ్ లో చూపించినట్లు 9 ముక్కలుగా కాగితాన్ని చింపుతారు. 9 మంది పిల్లల్ని ముందుకి రమ్మనండి మరియు ఆ 9 కాగితాలపై వారి పేర్లు రాయమని అడగండి. తరువాత వాటిని ఒక సంచిలో పెట్టండి. ఈ ట్రిక్ చాలా తేలిక ఎందుకంటే ఆ 9 ముక్కలలో, ఒకటి 4 చినిగిన మూలలు కలిగి ఉంటుంది. మీకు చినిగిన మూలలు ఉన్న కాగితాన్ని ఇచ్చిన బిడ్డని జాగ్రత్తగా చూసి, చూడనట్లుగా అదే బిడ్డ కాగితాన్ని సంచిలో నుండి తీయండి. (చూడకుండా మూలలు చినిగి ఉన్న కాగితాన్ని సంచిలో కనుగొనటం తేలిక.) అయితే, మీరు ఆ కాగితాలన్నిటినీ సంచిలో పెట్టి, ఈ ట్రిక్ చేయటం అసాధ్యం అనిపించేలా దానిని బాగా కదపాలి. :)

## ప్రధాన పాఠము

విబిఎస్ "ఫార్మ్ కి వెళదాము!!!" యొక్క చివరి రోజుకి స్వాగతం!!! మీకు ఏ వారం పాఠాలు గుర్తు ఉన్నాయో లేదో చూద్దాము:

ద్రాక్షతీగ ఎవరు? (ఏసు)

కొమ్మలు ఎవరు? (మనము)

మనము ఏమి చేయాలి? ( అనుసంధానమై ఉండాలి)

అనుసంధానమై ఉంటే ఏమి జరుగుతుంది? (మనము ఫలాన్ని పొందుతాము)

ఇంకా చివరి ప్రశ్న... మనకి వేరొక ఎంపిక ఉందా??? (లేదు, మనకి ఇంకొక అవకాశం లేదు!)

ఇది పద్యంలో చివరి భాగము..."నేను లేకపోతే మీరు ఏమీ చేయలేరు." ఇది పూర్తి పద్యము: "నేను ద్రాక్షతీగని; మీరు కొమ్మలు. నేను మీలో ఉన్నట్లు మీరు నాలో ఉంటే, మీరు ఎక్కువ ఫలాన్ని పొందుతారు; నేను లేకపోతే మీరు ఏమీ చేయలేరు."



ఏసుతో విడిపోతే మనము కొంచెం చేయగలమని చెప్తున్నారా? లేదు! మన కోసం మనము ఏమి చేస్తాము??? ఏదీ చేయలేము!!

పొలము లోని ఒక ద్రాక్ష తీగ మొక్కని చూస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది. తీగ నుండి కొన్ని కొమ్మలని విరక్కొడితే, అవి ఎండిపోయి చనిపోతాయి. ఈ కొమ్మలు ఫలాల్ని ఇవ్వలేవు మరియు రైతుకి వీటి వలన ఎలాంటి లాభమూ లేదు.

నేటి ప్రపంచంలో, విడిపడటం మరియు బలహీనంగా భావించటం చాలా తేలిక. మనము చక్కగా ప్రవర్తించాలని అందరూ ఆశిస్తారు, తల్లిదండ్రుల పట్ల విధేయులై ఉండాలని, చర్చికి వెళ్లాలని, హోమ్ వర్క్ చేయాలని, కానీ అది చాలా కష్టం! మనము తీగ నుండి విడిపడితే, ఈ పనులన్నింటినీ సరిగా చేయటము అసాధ్యము! ఏసు యొక్క శక్తి వల్ల మాత్రమే మనము మంచి జీవితం జీవించి ఫలాలని పొందగలము. ఏసు పై ఆధారపడిన జీవితాన్ని మనము ఎంచుకోవాలి. నిజానికి, ప్రస్తుతం పరిపూర్ణ క్రిస్టియన్ గా జీవించటం అసాధ్యం... కానీ దేవునితో, అన్ని విషయాలూ సాధ్యమే!!!

మనము అనుసంధానమై ఉండాలని ఇక్కడ స్పష్టమైనది. ఈ పద్యంలో మనము చూడగలము, మనల్ని మనము ఎండగొట్టుకుని చనిపోకుండా, ఏసుకి లేదా తీగకి అనుసంధానమై ఉండటం మన ప్రధాన అవసరము అని.

పద్యాన్ని మనము గుర్తుంచుకుంటామని నిర్ధారించుకుందాము, "నేను తీగను; మీరు కొమ్మలు. నేను మీలో ఉన్నట్లు మీరు నాలో ఉంటే, ఎంతో ఫలాన్ని పొందగలరు; నేను లేకుండా మీరు ఏమీ చేయలేరు." జాన్ 15:5

నీటి పైన నడుస్తూ... తాను ఎదుర్కున్న విషయాన్ని గురించి ఈ రోజు పీటర్ మనకి చెప్తాడు. అతను సాధించాడు! పీటర్ పడవను వదిలి నీటిపై నడిచాడు!!! పీటర్ లాగా మనకి నీటిపై నడిచే అవసరం సాధారణంగా రాదు, కానీ ప్రతి వారమూ మనము అసాధ్యమైన వాటితో సహా, ఎన్నో సవాళ్లు ఎదుర్కుంటాము. కొన్నిసార్లు ఎవరినైనా క్షమించమని, జేబులో ఉన్న చివరి నాణెమును ఇవ్వమని లేదా పరిపూర్ణ క్రిస్టియన్ జీవితాన్ని జీవించమని అడుగుతాడు! మనము అసాధ్యాన్ని చేయగలము, కానీ ఏసు లేకుండా చేయగలమా? లేదు! దేవుడు కోరినట్లు మనము జీవించాలంటే, అలా చేయటానికి ఇంకేదైనా మార్గం ఉందా? లేదు! మనము ఏసుకి అనుసంధానమై ఉండా !!!

(ట్రిక్)

ప్రస్తుతం మీకు ఒక అసాధ్యమైన దాన్ని చూపిస్తాను. (ఒక కాగితాన్ని చింపుతూ 9 మంది పిల్లల్ని రమ్మని ఆహ్వానించండి మరియు అందరినీ వారి వారి పేర్లు కాగితంలో రాయమని తరువాత సంచిలో పెట్టమని చెప్పండి) నేను జోసెఫ్ ఇచ్చిన కాగితాన్ని తీయగలను _____ (4 చినిగిన మూలాలు ఉన్నా కాగితాన్ని ఇచ్చిన పిల్లవాడు)... మరియు అది ఇదిగో!!! అవును, నేను అసాధ్యమైనది చేయగలిగాను! నేను తీగకి అనుసంధానమై ఉన్నాను: ఏసు!!!!! నేను ఆధారపడటాన్ని ఎంచుకుంటాను!

ఈ వారం పాఠాల్ని చివరిసారి సమీక్షిద్దాము...

తీగ ఎవరు? (ఏసు) కొమ్మలు ఎవరు? (మనము) మనము ఏమి చేయాలి? (అనుసంధానమై ఉండాలి) అనుసంధానమై ఉంటే ఏమి జరుగుతుంది? (ఫలాన్ని పొందుతాము) మనకి వేరొక ఎంపిక ఉందా? (!లేదు!)

# రొటేషన్ స్టేషన్లు

## సీలో తరగతి

### ప్రశ్నలు మరియు సమాధానాలు:




1. ఏ దేశంలో అయినా, యువతకి దేవునితో అనుసంధానమై ఉండటం ఎందుకు కష్టము? ఉపాధ్యాయులు, గుర్తు ఉంచుకోండి మనము ఇక్కడ పిల్లల చర్యలను విమర్శించటానికి లేము, దేవుని పదాల ద్వారా ప్రేమగా వారికి సూచనలు ఇవ్వటానికి ఉన్నాము. ఉదాహరణకి, అతనితో అనుసంధానం కాకుండా వారానికి 6 రోజులు ఉండటానికి, ఆదివారం 2 లేదా 3 గంటల ఆరాధన పోటీ కాదు. ప్రతి ఉదయం దేవునితో సమయం గడపటానికి బదులుగా మనము ఎంత తరచుగా, మొదటి పనిగా మన ఫోన్ తీసుకొని సామాజిక మాధ్యమాలను తనిఖీ చేసుకుంటాము, మన దృష్టిని వాటిలో వాక్యాలు లేదా బొమ్మలపై పెట్టి దేవుని సన్నిధానానికి చేరుకోకుండా ఉంటాము.

2. కష్ట కాలము వచ్చినపుడు, ప్రభువుతో మీ అనుసంధాన్ని వదిలివేస్తూ, పోగొట్టుకుంటున్నప్పుడు, మీరు ధృడంగా ఎలా ఉంటారు? ప్రలోభాలు మరియు కష్టమైన క్షణాలు జీవితంలో వచ్చినపుడు, మీరు ఒంటరిగా లేరని మరియు మీ జీవితంలో అన్నిటినీ మీరు ఒంటరిగా పరిష్కరించుకోలేరని మీరు గుర్తు ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. పీటర్ నీటిపై నడిచాడు, అది అద్భుతము, కానీ అనుమానము మరియు భయము అతన్ని ఆవహించినపుడు అతడు మునిగిపోయాడు. అతని ఉత్తమమైన సహాయము ప్రభువైన ఏసు క్రీస్తు, అతని చేతిని పట్టుకొని అతన్ని నీటి నుండి పైకి తీసుకువచ్చాడు. ప్రభువు మీ కోసం చాచిన హస్తాన్ని అందుకోండి.


3. దేవుడు మాత్రమే మీకు ఇవ్వగలిగిన ఏ విషయం మీకు కావాలి? మీ యవ్వనం, బలము మరియు అందం కారణంగా మీరు పూర్తిగా నాశనం లేనివారని అనుకోకండి. వాస్తవానికి, దేవుని నుండి విడిపడి మనము ఏమీ చేయలేము.

క్రిస్టియన్లు కానీ వారైనా, ఆస్తులు, కార్లు, దుస్తులు అన్నీ ఉండి ఏ లోటు లేని వారిని మీరు చూసారు, మరియు ఒక క్రిస్టియన్ బిడ్డగా మీకు కావాల్సినవి మీకు లేవు? దేవుని పై ఆధారపడటం అనుచితము అని మీరు అనుకోవచ్చు, కానీ వీరిలో చాలా మందికి మనఃశాంతి ఉండదు, కొన్ని సార్లు ప్రేమ ఉండదు, వారు వ్యక్తులని క్షమించలేరు మరియు వారి ఒకే ధ్యాస డబ్బు సంపాదించడము, ఈ నేల పై శాశ్వతమైన జీవితాన్ని పొందటమే ఉత్తమమైనది అని వారు మర్చిపోయారు.





| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఎం | కో | వి | రు | న | ట | ర్ | దు |
| భ | పి | ప | డ | వ | తీ | లే | కొ |
| ము | వి | క | ఎం | దీ | మీ | క్ష | భ |
| య | డ | పం | డు | ఏ | యు | ఉం | య |
| న | దీ | ఉం | ద్రా | గ | సు | చు | ము |
| ద్రా | య | చు | భ | క్ష | యు | క | త |
| పీ | క్ష | కొ | మ్మ | లు | తీ | డ | త్మ |
| గ | ట | ను | డ | నీ | ప | గ | ఆ |
| డ | తీ | ర్ | యు | రు | ఉం | డేం | పుం |






# పీటర్ తో పిక్నిక్:



## జెల్-ఓ షిప్

పదార్థాలు:

• ఒకొక్క బిడ్డకి గ్లాసు లేదా చిన్న పారదర్శకమైన ప్లాస్టిక్ పాత్ర మరియు ఒక స్పూన్.

• నీలి జెలటిన్, నారింజ భాగము, గమ్మీ బేర్, టూత్ పిక్ మరియు కాగితం.

సూచనలు:

• ప్రతి పిల్లవాడికి ఒక గ్లాసు జెలటిన్ ఇవ్వండి.

• ఒక నారింజ తోనా, రెండు గమ్మీ బేర్లు, ఒక టూత్ పిక్ మరియు ఒక కాగితం ముక్క ప్రతి విద్యార్థికి పంచవచ్చు.

• నారంజ తొనని ఒక పడవులా ఉపయోగిస్తూ, ఒక టూత్ పిక్ మరియు కాగితాలను జెండాలా ఉపయోగించండి, మరియు పీటర్ మరియు ఏసుల్ని రెండు చిన్న గమ్మీ బేర్లతో సూచించండి.

• ఇంక ఇప్పుడు, మనము ఆనందించుదాము!

## పీటర్ తో నాటకము:




పీటర్ నీటి పై నడుస్తాడు (మత్తయి 14: 22-36)

దృశ్యం: "భారీ నాశనకారి", అనే ఒక తుఫాను వస్తోందని ప్రేక్షకులకు వెల్లడించండి, అది సముద్రంలో ఏర్పడి నేలని తాకుతుంది. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎన్నో ఇళ్ళు మరియు ప్రాణాలకు ప్రమాదం జరగవచ్చని భయపడుతున్నారు.

ఎవరూ పడవలు, ప్రత్యేకించి లోగోస్ ఓడల పై ప్రయాణం చేయకూడదని వార్త హెచ్చరించింది.

(పడవలు మరియు తుఫానుల యొక్క ప్రత్యేక ప్రభావాల శబ్దాలు ఉంటే, అది మరింతగా దృష్టిని ఆకట్టుకుంటుంది.

• ఏసు తాను ఇవ్వదలచుకున్న కొన్ని ప్రసంగాల కోసం యువతను మరియు పీటర్ ను ఆహ్వానించాడు. వారు మొదట వెళ్ళాలి మరియు అప్పుడు ఏసు వారి వద్దకు వస్తాడు, అందువలన అతడు వారి కోసం లోగోస్ పడవ టికెట్లు కొన్నాడు మరియు వారు మర్నాడు డాక్ ని వదిలి వెళ్లారు. (మీ దేశం దగ్గర లేదా దేశంలోని ఓడరేవును ని పేర్కొనండి).

• తానూ వోక్సకా, మెక్సికో (మీరు మీ దేశంలోని ఏదైనా నగరాన్ని చెప్పవచ్చు) లో తన మాటలను పూర్తిచేసి, ప్రజలకు వీడ్కోలు చెప్పి మర్నాడు వారిని చియాపస్, మెక్సికో (మీ దేశంలో ఏదైనా ప్రదేశం పేరు చెప్పండి.) లో వారిని కలుస్తాడు. "భారీ నాశనకారి" అనే ఒక తుఫాను వస్తోంది అనే హెచ్చరికలు ఉన్నా వారు వెళ్లారు.

• స్టేజీ అంచున ఏసు ప్రార్థించడం ప్రారంభిస్తాడు మరియు అక్కడే ప్రార్థిస్తూ చాలా సేపు ఉండిపోయాడు.

• ఏసు ప్రార్థిస్తుండగా, పీటర్ స్టేజి మధ్యలో ప్రయాణానికి సిద్ధం అవుతున్నాడు. వారు వెళ్లారు, మరియు తుఫాను వలన పరిస్థితి విషమంగా మారింది. పీటర్ కొన్ని పనులు చేసాడు: అతను ఆహారాన్ని కొన్నాడు, తిన్నాడు, తరువాత తల తిరిగి, తిన్నదంతా కక్కేసాడు, కునుకు తీస్తాడు, తరువాత మరిన్ని స్నాక్స్ కొనటానికి వెళ్ళాడు మరియు సముద్ర అలలు మళ్ళీ

బలంగా అయ్యాయి అతను తన స్నాక్స్ ని మళ్ళీ వాంతి చేసుకున్నాడు. (వారు ఏసుని చూసి 5 గంటలు దాటిందని పిల్లలకు చెప్పండి.)

• పీటర్ ఆరోగ్యం ఇంకా దిగజారగా తన స్నేహితునితో కలిసి పడవ వెనక్కు వెళ్తాడు, సల్మాని చూస్తూ, నీటిపై నడిచి వస్తున్నా దెయ్యం లాంటిది దేన్నో చూస్తాడు!

• అందరూ భయంతో అరవటం ప్రారంభిస్తారు, "దయ్యం!" అప్పుడు "ఇది నేను, ఏసుని, భయపడకండి" అని ఏసు వారికి సమాధానం ఇస్తాడు.

• తాను కూడా ఏసుతో నీటి పై నడవచ్చా అని పీటర్ అడుగుతాడు.... "తప్పకుండా నడవగలవు." "రా" అని ఏసు సమాధానం ఇస్తాడు.

• నీటిలోకి వెళ్ళటానికి పీటర్ మెట్లు దిగటం ప్రారంభిస్తాడు, అతని స్నేహితులు భయపడి పడవ కెప్టెన్ ని కనిపెట్టటానికి వెళ్తారు (తేలికగా ఎక్కి దిగగలిగే ఒక చిన్న మెట్ల నిచ్చెన మీ వద్ద ఉంటే బావుంటుంది)

• పీటర్ నేరుగా నీటిలోకి దిగి ఏసుని చూస్తూ అతని వైపుకి నీటి పై నడవటం ప్రారంభిస్తాడు.

• పీటర్ నీటిని చూసిన క్షణంలో, భయపడి నెమ్మదిగా మునగడం ప్రారంభిస్తాడు. ఏసు అతనిని చేరుకొని రక్షిస్తాడు.

• ఇద్దరూ కలిసి నీటి పై నడుస్తూ మెట్లు ఎక్కి లోగోస్ లోకి ఎక్కుతారు. ఇప్పుడు ఇద్దరూ క్షేమంగా ఓడపై ఉన్నారు.

• వారు ఓడ పైకి చేరిన వెంటనే, తుఫాను శాంతించింది మరియు సముద్రంపై ప్రశాంతత తిరిగి వచ్చింది.

(ఈ అంకాన్ని ముగించటానికి, కొందరు ఉపాధ్యాయులు "ఇది ఎంత అద్భుతంగా ఉంది, ఏసు నిజంగా దేవుని బిడ్డ" అంటూ ముందుకి వస్తారు)

## బార్న్ హస్త కళలు:

### నీటి పై పీటర్



1. చిత్రాలను డౌన్లోడ్ చేసుకోండి. మూడు చిత్రాలకు మరియు సముద్రానికి విద్యార్థుల రంగులు వేస్తారు.

2. సముద్రానికి అతికించటానికి లేదా దూర్చటానికి ఒక ట్యాబ్ లాగా క్రింది భాగాన్ని వదులుతూ మూడు చిత్రాలనూ కత్తిరించండి.

3. సమాంతర చుక్కల లైన్ల వద్ద నీటితో కాగితాన్ని మడవండి. పొడవు లైన్లను విద్యార్థులు తమ చేతితో అలల రూపంలో చించుతారు. క్రేయాస్ లేదా కత్తెర పైన చుడుతూ అలలను చేయండి.

### కదలికలతో కరచాలనాలు

రోజు 5: పవర్ రేంజర్

చివరి ఎత్తు తరువాత, (రోజు 4) కుడి చేతులను కలిపి బిగించండి

మీ చేతులను కలిసి గాలిలోకి లేపండి


గుప్పిట మూసి మీ రొమ్ముపై పెట్టండి

గుప్పిటను మూసే ఉంచి, బలంగా మీ చేతిని చాపండి

## ద్రాక్షతోట ఆటలు




### జెండాను స్వాధీనం చేసుకోండి



2 జట్లను ఏర్పరచండి. ఏ జట్టు సభ్యులో గుర్తించటానికి వీలుగా సభ్యులు తమ చేతిపై రంగుల బ్యాండ్లను ధరిస్తారు. కోర్ట్ చివర్ల ప్రతి ఎత్తుకి ఒక జెండాను పెట్టండి. ఈ ఆటలో, ప్రతి జట్టు ప్రత్యర్థి జట్టు యొక్క జెండాను స్వాధీనం చేసుకొని తమ ప్రాంతానికి తీసుకురావడానికి వ్యూహాన్నీ రూపొందిస్తుంది.

ఆమె/అతని "సురక్ష జోన్" లో లేనప్పుడు ప్రత్యర్థి ముట్టుకుంటే, వారు ఆట నుండి వెళ్ళిపోవాలి. జట్టు సభ్యులు స్వేచ్ఛగా తిరగటానికి మరియు ఎవరైనా ముట్టుకున్నా ఆటలో నుండి వెళ్లిపోకుండా ఉండటానికి ఒక సురక్ష జోన్ ని ప్రతి జట్టుకి గుర్తించాలి. ఈ ప్రాంతాన్ని స్పష్టంగా గుర్తించటం ముఖ్యం. తమ సొంత జెండాని రక్షిస్తున్న జట్టు సభ్యులు దాని నుండి ఒక మీటర్ దూరంలో ఉండాలి. టీచరు మరియు ఇతర పెద్దలు మధ్యవర్తులు.

## సంగీతం మరియు తోలుబొమ్మల ఆటతో ముగింపు

గుఱ్ఱము: ఇది నిజంగా పని చేయదు!

కోడిపుంజు: ఏంటి సమస్య? అది నీవు ఇప్పుడే కొన్న హెయిర్ డ్రైయర్ కదా?



గుఱ్ఱము: అవును, కానీ అసలు దేనికీ విలువ లేని దాని పై డబ్బులు ఖర్చు చేయకుండా ఉండవలసినది. డ్రైయర్ లేకుండా నా జుట్టు ఆరబెట్టుకునేందుకు ఇంతకూ ముందు గంటన్నర పట్టేది. దీనితో ఇప్పుడు అంతకంటే ఎక్కువ సమయం పడుతోంది. ఇది పనికిరానిది!

కోడిపుంజు: ఇది దారుణం! నా డ్రైయర్ తో నా తలని ఆరపెట్టుకునేందుకు ఐదు నిమిషాలు పడుతుంది!

గుఱ్ఱము: నాది అలా కాదు! చూడు, నా తల ముందు 8 గంటలు పెట్టుకున్నాను ఇంకా నా తల తడిగానే ఉంది! (గమనిక: డ్రైయర్ ప్లగ్ లో పెట్టలేదు).

కోడిపుంజు: ఉండు, ప్లగ్ లో పెడతాను. (డ్రైయర్ ఆన్ అవుతుంది)

గుఱ్ఱము: ఆ శబ్దం ఏమిటి? అది పేలబోతోంది! సహాయం చేయండి! సహాయం చేయండి!

కోడిపుంజు: నీకెందుకు భయం? నీవు ఎప్పుడూ దాన్ని ప్లగ్ లో పెట్టలేదా? నీ జుట్టుని ఆరబెట్టుకోలేకపోవటంలో ఆశ్చర్యం లేదు. వేడి గాలి బయటకు వస్తోంది తెలుస్తోందా?

గుఱ్ఱము: అవును! (దాన్ని తల వద్దకు తెచ్చి) అది అద్భుతం! ఇది మరీ అంత పనికిరానిది కాదు.

కోడిపుంజు: తప్పకుండా! ప్లగ్ లో పెట్టినపుడు డ్రైయర్ బాగా పనిచేస్తుంది, కానీ విద్యుత్తూ లేకుండా ఇది అసలు ఉపయోగపడదు. జామ్ 15:5 లో బైబిల్ చెప్పిన దాన్ని ఇది గుర్తు చేస్తుంది "నేను ద్రాక్షతీగను; మీరు కొమ్మలు. మీరు నాలో మరియు నేను మీలో ఉంటే, మీకు ఎక్కువ ఫలితం ఉంటుంది; నేను లేకుండా మీరు ఏమీ చేయలేరు."

గుఱ్ఱము: అంటే నువ్వు చెప్పేది డ్రైయర్ ను విద్యుత్తుకు అనుసంధానించినట్లు నేను ఏసుతో అనుసంధానం కావాలా?

కోడిపుంజు: అవును తప్పకుండా, ఏసు అనే ద్రాక్షతీగా నుండి విడిపడితే, పనులు సరిగ్గా చేయటము కష్టము, అతని వలననే మనము మంచి జీవితం గడిపి ఫలవంతం కాగలము. అద్భుతము!! ఇప్పుడు త్వరగా నీ జుట్టు ఆరపెట్టుకుంటే, మనము విబిఎస్ లో పిల్లలకు వీడ్కోలు చెప్పగలము